**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

**కావలెను**


పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :110 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, బుధవారం.12.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## నా జీవితంలో రాజకీయ కక్షలు లేవు - తప్పు చేస్తే మాత్రం తాట తీస్తా: సీఎం చంద్రబాబు



అమరావతి, పలనాడు జ్యోతి : ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయాలపై ఎప్పుడూ దాడి జరగలేదని, కానీ గత ప్రభుత్వ హయాంలో కర్రలు, ఆయుధాలతో దాడి చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అటవీ భూముల్ని కూడా అక్రమించేసిన పరిస్థితి గత ప్రభుత్వలో ఏర్పడిందని సీఎం తెలిపారు. కానీ ఇప్పుడు భూ కబ్జాలు జరగకుండా కట్టుదిట్టమైన చట్టాన్ని తీసుకువచ్చామని వివరించారు. వారికి అదే చివరి రోజు: శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సీఎం అన్నారు. ఈ విషయంలో డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ చేయిస్తున్నామని, నిందితులకు రెండు మూడు నెలల్లోనే శిక్షలు పడేలా కార్యాచరణ చేశామన్నారు. మహిళలపై అఘాయిత్యానికి పాల్పడే ప్రయత్నం చేస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం చేపట్టిందని సీఎం స్పష్టం చేశారు. 26 జిల్లాల్లో సైబర్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. వివేకా హత్య కేసు ఓ ఉదాహరణ: వివేకా హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు అనుమానాస్పదంగా చనిపోయారని, ఇప్పటివరకూ ఆరుగురు చనిపోయారని తెలిపారు. దీనిపై లోతుగా దర్యాప్తు జరగాల్సిందేనని అన్నారు. నేరస్థులు ఎలా మభ్యపెడతారు అన్నదానికి ఈ కేసు ఓ ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. వివేకా కుమార్తె పోస్టుమార్టం అడగకపోతే ఇది హత్యకేసుగా తేలేది కాదన్నారు. గుండెపోటు అని చెప్పిన టీవీలోనే గొడ్డలి పోటని వార్త ఇచ్చారని ఇంకా ఆ హత్య కేసును వైఎస్సార్సీపీ నేతలు తనకు ముడిపెట్టి దుష్ప్రచారం చేశారని చంద్రబాబు వాపోయారు. హత్యారాజకీయాలు లేకుండా 40 ఏళ్లుగా తాను రాజకీయం చేస్తున్నానని సీఎం స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో హత్యలు, నేరాలు: రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని సీఎం అన్నారు. సాంకేతికతను వినియోగించుకుని శాంతిభద్రతల్ని అదుపులో ఉంచుతామని, ఉదాసీనంగా ఉంటే కొందరు పేట్రేగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. కొందరు భావోద్వేగాలతో ట్రాప్లో పడుతున్నారని ఇంకా ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపుతున్నారని అన్నారు. రాజకీయ ముసుగులో హత్యలు, నేరాలు, చేస్తే చూస్తూ ఊరుకోమని సీఎం హెచ్చరించారు. అత్యంత శక్తివంతంగా శక్తి యాప్: అత్యంత శక్తివంతంగా శక్తి యాప్ను రూపొందించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆపదలో ఉన్నామని మొబైల్ కదిల్చినా శక్తి యాప్ యాక్టివేట్ అవుతుందని అన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ కూడా రికార్డు అవుతుందని తెలిపారు. అలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శక్తి యాప్ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ సీఎం కోరారు. శక్తి యాప్కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని తెలుగుదేశం క్యాడర్కు కూడా సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం: గంజాయి, డ్రగ్స్పై ప్రభుత్వం నిరంతరం యుద్ధం చేస్తుందని సీఎం అన్నారు. గత ప్రభుత్వం ఒక్కసారి కూడా దీనిపై సమీక్ష చేయలేదని అందుకే పరిస్థితులు విచ్చలవిడిగా మారిపోయాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కొంతమంది గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి మారిపోతున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపామని అందుకోసం ఈగల్ అనే ప్రత్యేక వ్యవస్థ తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దని సూచించారు. సరిహద్దుల నుంచి గంజాయి రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గంజాయి పండించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి గంజాయిని అంతం చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా తప్పుచేస్తే అస్సలు వదిలిపెట్టము వారి తాటతీస్తాము. అప్రమత్తంగా లేకుంటే పోలీసులపైనా చర్యలుంటాయి. నేరస్థులు ఎలా ట్రాప్‌లో పెడతారో వివేకా హత్యే ఒక ఉదాహరణ. ఆనాడు వివేకా కుమార్తె సునీత పోస్టుమార్టం అడగకపోయి ఉంటే అత్యక్రియలు చేసేవారు. భూ కబ్జాలకు పాల్పడితే సహించబోను. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు తెచ్చి ఉక్కుపాదంతో అణచివేస్తాము. గంజాయి స్మగ్లింగ్‌పైనా దృష్టి పెట్టడం జరిగింది. దాన్ని రాష్ట్రం నుంచి పూర్తిగా నిర్మూలించేంత వరకు విశ్రమించేది లేదు. – చంద్రబాబు, సీఎం

## అమరావతిలో రూ.40 వేల కోట్ల పనులకు పచ్చజెండా



అమరావతి, పలనాడు జ్యోతి : రాజధాని అమరావతిలో 40 వేల కోట్ల నిర్మాణ పనులకు సీఆర్‌డీఏ పచ్చజెండా ఊపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్?డీఏ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ విజయానంద్, సీఆర్‌డీఏ కమిషనర్, ఏడీసీ సీఎండీలు పాల్గొన్నారు. 40 వేల కోట్ల రూపాయల మేర నిర్మాణ పనుల ప్రారంభానికి అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. అథారిటీ ఆమోదం పొందగానే ఆయా ఏజెన్సీలతో సీఆర్డీఏ ఒప్పందాలు చేసుకోనుంది. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

## ఉచిత ఇసుక విధానంపై శాసనమండలిలో వాడీవేడి చర్చ



అమరావతి, పలనాడు జ్యోతి : ఉచిత ఇసుక విధానంపై శాసనమండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఉచిత ఇసుక విధానం వల్ల పేదవాడికి ఎలాంటి లబ్ధి చేకూరడం లేదని గతంలో కంటే పెద్దగా మార్పు లేదని వైఎస్సార్సీపీ సభ్యులు తోట త్రిమూర్తులు, బొత్స సత్యనారాయణ విమర్శించారు. స్థానికంగా టీడీపీ నాయకులు భారీగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తోట త్రిమూర్తులు ఆరోపించారు. దీనిపై మంత్రులు కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. ఉచిత ఇసుక విధానం అమలులో సమస్యలను అధిగమిస్తూ ఎప్పటికప్పుడు సరళీకృతం చేస్తూ వస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో కంటే అక్రమ రవాణాను బాగా అరికట్టామన్న మంత్రి అలాంటివారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశామని వివరించారు. ఉచిత ఇసుక విధానం ఫలితాలు పేదలకు చేరేలా కృషి చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. '2024లో మాకు అధికారం ఇచ్చారు. అప్పటి నుంచి మా జిల్లాలో రూ. 18 వందకు ఒక ట్రాక్టర్ ఇసుక లోడ్ ఇంటికి చేర్చి ఇస్తున్నారు. ఇంతకుముందు దానికి రూ. 8 వేల 500 ఉండేది. ఇప్పుడు ప్రజుల ఎక్కువ ఇసుక అవసరం అయ్యేది విశాఖపట్నంలో. నేను ఒకప్పుడు ఒక ఇసుక లోడ్ తీసుకోవడానికి ఆ రోజుల్లో రూ. 50 నుంచి రూ. 60 వేలు వెచ్చించాల్సి వచ్చేది. ఇప్పుడు రూ. 20వేలకే వస్తుంది. ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు తప్ప ఇసుకకు డబ్బులు ఎక్కడా తీసుకోవడం లేదు. మొదట్లో కొంత ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటన్నింటినీ సరి చేసుకుంటూ వస్తున్నాం. ఇసుక నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా అందడం లేదు. ఉచిత ఇసుక విధానమే మ్మా ప్రధాన లక్ష్యం.' – మంత్రి అచ్చెన్నాయుడు

## సమస్యలపై గళమెత్తండి - హామీల అమలుకు ఒత్తిడి తెండి: కెసిఆర్

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతి అంశంపై పట్టు పెంచుకోండి**

**ఎవరు రెచ్చగొట్టినా అస్సలు రెచ్చిపోవద్దు**

**ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**నేనూ సమావేశాలకు వస్తున్నా**

**బీఆర్ఎస్ పార్టీ ఎల్పీ సమావేశంలో అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం**



హైదరాబాద్, పలనాడు జ్యోతి : ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్? అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పనితీరును అసెంబ్లీలో, మండలిలో ఎండగట్టాలన్నారు. తెలంగాణ భవన్?లో మంగళవారం కేసీఆర్? అధ్యక్షతన జరిగిన శాసనసభాపక్షం భేటీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ, మండలిలో పార్టీ సభ్యులు అనుసరించాల్సిన అంశంపై దిశా నిర్దేశం చేశారు. తాను కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నట్లు ఈ సందర్భంగా సభ్యులకు తెలిపారు.

రెచ్చగొడితే రెచ్చిపొవద్దు.. ఆలోచించి మాట్లాడండి..

బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై బిల్లులు ప్రవేశపెట్టాలని.. ఈ నెల 6వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాటిపై తీసుకున్న చర్యలపై కేసీఆర్ పార్టీ ప్రజాప్రతినిధులకు వివరించి, అందుకు అనువైన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయరంగం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లే కార్యాచరణ, తదితర అంశాలపై కూడా మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని బీఆర్ఎస్ నేతలను కోరారు.. అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతి అంశంపై పట్టు పెంచుకోవాలని సూచించారు.. ఇక సభలో ఎవరు రెచ్చగొట్టిన రెచ్చిపోవద్దన్నారు. ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టేందుకు అధికప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## స్పేస్‌ఎక్స్‌తో ఎయిర్‌టెల్ డీల్- ఇకపై ఇండియాలో శాటిలైట్ ఇంటర్నెట్




ముంబై, పలనాడు జ్యోతి : ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ తెలిపింది. దీని ద్వారా తమ వినియోగదారులకు స్టార్‌లింక్ హై-స్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించనున్నట్లు స్పష్టం చేసింది. అయితే, స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలను అందించడానికి కేంద్రప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై ఈ ఒప్పందం అమలు ఆధారపడి ఉంటుందని ఎయిర్?టెల్? స్పష్టం చేసింది. 'భారత్‌లోని మా వినియోగదారులకు స్టార్‌లింక్ సేవలను అందించడానికి స్పేస్‌ఎక్స్‌తో కలిసి పని చేయడం ఒక ముఖ్యమైన మైలురాయి. నెక్స్ట్ జనరేషన్ శాటిలైట్ కనెక్టివిటీని వినియోగదారులకు అందించాలనే మా నిబద్ధతకు ఇది తార్కాణం' అని భారతీ ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛైర్మన్ గోపాల్ విత్తల్? మంగళవారం పేర్కొన్నారు.

హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్

'స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం ఏర్పరుచుకున్న నేపథ్యంలో భారతదేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాలకు కూడా ప్రపంచ స్థాయి హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్‌ను అందించే సామర్థ్యం ఎయిర్‌టెల్‌కు కలుగుతుంది. దీని వల్ల ప్రతి వ్యక్తికి, వ్యాపారానికి, కమ్యూనిటీలకు వేగవంతమైన ఇంటర్నెట్ లభిస్తుంది. స్టార్‌లింక్ మరింత మెరుగ్గా ఎయిర్‌టెల్ ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తుంది. అందువల్ల మా వినియోగదారులు ఎక్కడున్నా, ఎలా పనిచేస్తున్నా వారికి నమ్మకమైన, సరసమైన ధరల్లో బ్రాడ్‌బ్యాండ్ లభిస్తుంది' అని విత్తల్? చెప్పారు.

'ఒప్పందం ప్రకారం, ఎయిర్‌టెల్ రిటైల్ స్టోర్లలో స్టార్‌లింక్ పరికరాలు అందుబాటులో ఉంటాయి. అందువల్ల ఎయిర్‌టెల్ వినియోగదారులకు నేరుగా స్టార్‌లింక్ సేవలు అందుతాయి. దీని వల్ల ముఖ్యంగా పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీలను మెరుగైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతాయి' అని మిత్తల్? పేర్కొన్నారు.

## వసూళ్లలో చైతన్యం - సాఫ్ట్ గా కరెన్సీ కలెక్షన్

**ట్యాక్స్ ఎగవేతకు శ్రీ చైతన్య ప్లాన్**

**మాదాపూర్ బ్రాంచ్‌లో లెక్కతేలనంతగా నగదు**

**విజయవాడ, ఖమ్మం, విశాఖలోనూ అలజడి**

**నోట్ల కట్టలు చూసి విస్తుపోతున్న ఐటీ అధికారులు**

**అసలు బ్రాంచీలెన్ని, విద్యార్థుల లెక్క ఎంత?**

**రెండ్రోజులుగా కొనసాగుతున్న సోదాలు**

**డెరెక్టర్ల ఇళ్లు, ఆఫీసుల్లోనూ తనిఖీలు**

**వెలుగులోకి వస్తున్న విస్తుపోయే వాస్తవాలు**

Sri Chaitanya
Educational Institutions

హైదరాబాద్, పలనాడు జ్యోతి : దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. విద్యావ్యాపారంలో టైకూన్ శ్రీ చైతన్య కాలేజీలో ఆర్థిక లావాదేవీల్లోని అసలు గుట్టును ఆదాయ పన్ను శాఖ బయటపెట్టేసింది. నోట్ల కట్టల లెక్కలను తీస్తోంది. తెలంగాణ, ఏపీ, ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నైలో సుమారు 30 చోట్ల రెండో రోజూ ఏకకాలంలో తనిఖీలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య కాలేజ్ హెడ్ క్వార్టర్స్‌లో జరిపిన సోదాల్లో ?2 కోట్లకు పైగా లెక్కలేని నగదును గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. దేశవ్యాప్తంగా తమ కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజు తీసుకుని ఆదాయపన్ను ఎగవేసినట్టు ఐటీ అధికారులు చెబుతున్నారు.

సాఫ్టా భారీ వసూళ్లు

విద్యార్థుల నుంచి డబ్బు వసూళ్ల కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ తయారు చేసి లావాదేవీలు నిర్వహిస్తూ.. ప్రభుత్వానికి చెల్లించే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్ వేర్ తయారు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. మాదాపూర్‌లోని శ్రీచైతన్య కార్పొరేట్ కాలేజీలో రికార్డులు, డాక్యుమెంట్లు, ఐటీ రిటర్నులు, పన్ను చెల్లింపు రశీదులను పరిశీలించారు. డైరెక్టర్ల కార్యాలయాలనూ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కొన్ని కీలకమైన డాక్యుమెంట్లు, రికార్డులను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఫీజుల విషయంలోనూ ఫిర్యాదుల రావడంతో ఈ కాలేజీలపై ఐటీ శాఖ దృష్టి మళ్లింది. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నట్టు అధికారులు గుర్తించారు. కళాశాలల యజమాన్యాలు వెల్లడించిన వివరాలు, సోదాల్లో లభించిన వివరాలను బేరీజు వేసుకుంటున్నట్లు సమాచారం.

డెట్యాక్స్ ఎగ్గొట్టేందుకు యాప్..

సంస్థల్లో చేరుతున్న విద్యార్థులు, ఆదాయానికి సంబంధించిన సమాచారంపై ఆరా తీస్తున్నారు. పన్ను ఎగవేతకు సంబంధించిన దానిపై అధికారులు దృష్టి సారించారు. తాజాగా యలమంచిలి శ్రీధర్ నివాసంలో తనిఖీలు చేస్తున్నారు. మొదట మాదాపూర్ బ్రాంచ్‌లో సోదాలు చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత యలమంచిలి శ్రీధర్ ఇంట్లో కూడా పలు కీలక డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. అటు.. ఖమ్మంలో ఉన్న మరో డైరెక్టర్ నివాసంలో తనీఖీలు చేయడానికి అధికారులు రెడీ అయ్యారు. స్టూడెంట్స్ నుంచి ఫీజులు కట్టించుకొని ప్రభుత్వానికి ట్యాక్సులు కట్టే విషయంలో అవకతవకలు జరిగినట్టు తెలుస్తోంది. ట్యాక్సులు ఎగ్గొట్టడానికి శ్రీ చైతన్య యాజమాన్యం ప్రత్యేకంగా కొన్ని దారులు వెతుక్కున్నట్టు అధికారులు గుర్తించారు. విద్యార్థులతో లావాదేవీలు జరపడానికి సాఫ్ట్‌వేర్, ప్రభుత్వానికి కట్టే టాక్స్ కట్టడానికి మరో సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేసుకున్నారు. రెండు యాప్‌ల ద్వారా స్టూడెంట్స్ నుంచి ఫీజులు వసూలు చేసినట్టు గుర్తించారు. దీంతో ఫీజుల చెల్లింపునకు రెండు యాప్‌లు ఎందుకు (మిగతా 2లో)

## కూటమి ప్రభుత్వం పై షర్మిల ఘాటు వ్యాఖ్యాలు




అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగనవాడీ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం వారికి అమానుషంగా అన్యాయం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఆమె ప్రకటించిన ప్రకటనలో, ప్రభుత్వం అంగనవాడీ కార్మికుల ఆందోళనలపై నిరంకుశ చర్యలు తీసుకుంటూ, వారి ఆందోళనలను అణచివేస్తుందని అన్నారు. ఆందోళన చేసిన వారికి ప్రభుత్వం సహనం అంతేకాకుండా, ఆవేదనను మరింత పెంచుతూ, వారికి మరింత నష్టాన్ని కలిగిస్తోందని ఆమె విమర్శించారు. వైఎస్ షర్మిల, అంగనవాడీ కార్మికుల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వాటిని వినిపించుకునే హక్కు ఉన్నా, కూటమి ప్రభుత్వం వాటిని అంగీకరించకుండా వ్యవహరిస్తుందంటూ చురకలు విసిరారు. అంగనవాడీ కార్మికులు తమ గోడు వినిపించడానికి ఆందోళన చేస్తున్నప్పటికీ, వాటిని అణచివేయడం ప్రభుత్వం తీరని కక్షపెట్టే చర్యలుగా పేర్కొన్నారు. ప్రభుత్వ స్పందన లేకపోతే, వారు తదుపరి భారీ ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

అంగనవాడీ కార్మికుల ఆందోళనపై ప్రభుత్వ వైఖరి

వైఎస్ షర్మిల అంగనవాడీల ఆందోళనలపై స్పందిస్తూ, ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఆమె అన్నారు, "మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని, తమ గోడు వినిపించాలనుకున్న అంగనవాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని" అన్నారు. ఆమె ప్రకటనలో ప్రభుత్వ విధానాలను నిరంకుశంగా పరిగణించారు.

తమ డిమాండ్లు న్యాయబద్ధంగా ఉన్నాయని చెప్పిన వైఎస్ షర్మిలఆమె అన్నట్లు, "అంగనవాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవి," అని స్పష్టం చేశారు. "వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలి" అని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి సంక్లిష్టమైన సమస్యలపై సానుకూలంగా స్పందించకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. 12 డిమాండ్లపై ప్రభుత్వ స్పందనను డిమాండ్ చేసిన వైఎస్ షర్మిల అంగనవాడీ కార్మికుల సమగ్ర సమస్యలు తీరేలా కూటమి ప్రభుత్వం వెంటనే (మిగతా 2లో)

# శాసనమండలిలో సాక్షి పత్రికపై చర్చ




అమరావతి, పలనాడు జ్యోతి : టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు వైసీపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి తీవ్రమైన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో అధికార దుర్వినియోగం జరిగిందని, కేవలం సాక్షి పత్రికకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన మండిపడ్డారు. ప్రత్యేకంగా ఐ/పిఆర్ విభాగం ద్వారా భారీ మొత్తంలో నిధులు విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లలో సాక్షి పత్రికకు ఐ/పిఆర్ ద్వారా 196 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు అశోక్ బాబు వెల్లడించారు. అయితే, మరింత లోతుగా పరిశీలిస్తే, ఈ మొత్తం 400 కోట్ల రూపాయలు దాటినట్లు తమకు సమాచారం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాక్షి ఉద్యోగులకు ప్రాధాన్యం సాక్షి పత్రికలో పనిచేసిన అనేక మంది ఉద్యోగులకు వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రత్యేక ఉద్యోగాలు కల్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఉద్యోగులను ప్రభుత్వ విభాగాల్లో సలహాదారులుగా, మీడియా అధికారులుగా, ఐ/పిఆర్ విభాగంలో ప్రత్యేక నియామకాలు చేసినట్లు టీడీపీ ఆరోపించింది.

వాలంటీర్లకు పత్రిక సబ్‌స్క్రిప్షన్ల వివాదం:

టీడీపీ ఆరోపణల ప్రకారం, వైసీపీ హయాంలో ప్రభుత్వం ఓ జీవో విడుదల చేసింది. ఆ జీవో ప్రకారం వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా ఓ పత్రికను సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సిందిగా నిబంధన విధించారు. ఇది ప్రత్యేకంగా సాక్షి పత్రికకు లబ్ధి చేకూర్చేలా రూపొందించబడిందని విమర్శించారు. దీని ద్వారా సాక్షి పత్రిక ఒక్కసారిగా 5 లక్షల కాపీల వరకూ సర్క్యులేషన్ పెరిగిందని అశోక్ బాబు ఆరోపించారు. వీటికి సంబంధించిన మొత్తం ఖర్చు 144.6 కోట్ల రూపాయలు అయినట్లు ఆయన తెలిపారు. ఈ ఆరోపణలకు సమాధానంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, విచారణ జరుగుతోందని తెలిపారు. సాక్షి పత్రికకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టంగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. త ప్రభుత్వ హయాంలో సాక్షి ఉద్యోగులను డిజిటల్ కార్పొరేషన్, ఐ/పిఆర్ విభాగాల్లో నియమించారని తెలిపారు. టీడీపీ ఆరోపణల ప్రకారం, ప్రభుత్వం మారిన తర్వాత వారి అందరినీ తొలగించినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా సాక్షి ఉద్యోగులకు చెల్లింపులు జరిగాయన్న ఆరోపణలను కూడా ఆయన ఖండించారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందా? ఈ అంశంపై మరింత లోతుగా విచారణ అవసరమని, ప్రత్యేక నిపుణులతో దర్యాప్తు జరిపితే మరింత సమాచారం బయటకు వచ్చే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐ/పిఆర్ విభాగం ఆధారాలు, అకౌంటింగ్ వివరాలు సేకరించిన తరువాత వాస్తవాలు మరింత స్పష్టంగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం సాక్షి పత్రికకు జరిగిన చెల్లింపులను ప్రత్యేకంగా పరిశీలించనుంది. మాజీ అధికారులపై దర్యాప్తు జరిపే అవకాశముంది. సాక్షి ఉద్యోగుల నియామకాల ప్రక్రియలో నియమావళిని ఉల్లంఘించారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ అంశంపై తుది నివేదిక వచ్చే వరకు రాజకీయ వాదోపవాదాలు కొనసాగుతాయి. ఈ విచారణలో నిజానిజాలు నిర్ధారితమైతే, రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ పెను మార్పులకు దారితీయవచ్చు. సాక్షి పత్రికలో పనిచేసిన కొంతమందిని డిజిటల్ కార్పొరేషన్, ఐ/పిఆర్ వంటి సంస్థల్లో నియమించారని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారిని తొలగించామని ఆయన తెలిపారు. సోషల్ మీడియా ద్వారా చెల్లింపులు జరిగిన మాట వాస్తవమేనని, వారందరినీ తొలగించామని ఆయన స్పష్టం చేశారు.

# మొదటి పేజీ తరువాయి

## వసూళ్లలో చైతన్యం - సాఫ్ట్ గా కరెన్సీ కలెక్షన్

అందుబాటులోకి తీసుకొచ్చారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.

బ్రాంచీలెన్నీ.. వసూలు చేసిందెంత..

శ్రీచైతన్య విద్యాసంస్థలకు సంబంధించిన మొత్తం ఎన్ని బ్రాంచీలు ఉన్నాయి? ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఎంతమంది స్టూడెంట్స్ ఆన్లైన్ పేమెంట్ చేశారు? ఓన్లీ క్యాష్ ద్వారా కోట్ల రూపాయల ఫీజుల కట్టించుకొని ట్యాక్సులు ఎగ్గొట్టారని అధికారులు తేల్చారు . మాదాపూర్ బ్రాంచిలో 2 కోట్ల రూపాయలకు పైగా క్యాష్ గుర్తించారు. ఇక దీనితోపాటు.. పలు కాలేజీలకు, భవనాలకు అనుమతులు లేవని తేలింది. పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. పలు కీలక డాక్యుమెంట్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ మాదాపూర్ బ్రాంచ్‌లో అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇక విజయవాడలోని ప్రధాన కేంద్రంలోని శ్రీ చైతన్య కాలేజీల్లోనూ తనిఖీలు జరుతున్నాయి. దేశవ్యాప్తంగా 30 కేంద్రాల్లో తనిఖీ చేసిన ఐటీ అధికారులు విస్తూపోతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రూ.100కోట్ల క్యాష్ లావాదేవీలు అధికారుల దృష్టికి వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది.

# మొదటి పేజీ తరువాయి

## కూటమి ప్రభుత్వం పై షర్మిల ఘాటు వ్యాఖ్యాలు

స్పందించాలని వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ఇతర 12 డిమాండ్లపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని" ఆమె అభ్యర్థించారు. ఇంకా, "ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ అంశంపై ప్రకటన చేయాలని" ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనల హెచ్చరిక

వైఎస్ షర్మిల, " మరింత సమయం గడపకండి. వెంటనే చర్యలు తీసుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు. ఆమె ఈ వ్యాఖ్యలు చేయడంతో, ఆందోళనలకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు.

ముఖ్యమైన బిందువులు

అంగనవాడీ కార్మికుల ఆందోళనలు – అంగనవాడీల హక్కుల కోసం చేపడుతున్న ఆందోళనలు.

వైఎస్ షర్మిల విమర్శలు – అంగనవాడీల డిమాండ్లపై ప్రభుత్వ వైఖరి మీద వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు.

కాంగ్రెస్ ఆందోళనల హెచ్చరిక – ప్రభుత్వ స్పందన లేకుంటే, కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిక.

ప్రభుత్వ వైఖరి – అంగనవాడీలకు న్యాయం చేయడం లేదని వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శలు.

న్యాయబద్ధమైన డిమాండ్లు – అంగనవాడీల డిమాండ్లు న్యాయబద్ధమైనవిగా వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు.

# పాకిస్థాన్‌లో ట్రైన్ హైజాక్- దుండగుల చెరలో 500 మంది ప్రయాణికులు

## ఆర్మీ రంగంలోకి దిగితే- బందీలను చంపేస్తాం: బీఎల్‌పీ హెచ్చరిక

బలూచిస్థాన్,పలనాడు జ్యోతి : పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో గుర్తు తెలియని ఆరుగురు సాయుధులు బీభత్సం సృష్టించారు. బలూచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలుపై అబ్–ఏ–గమ్ ప్రాంతంలో కాల్పులకు పాల్పడి దానిని హైజాక్ చేశారు. కాల్పుల్లో పలువురు ప్రయాణికులు గాయపడినట్టు స్థానిక మీడియా పేర్కొంది. దుండగులను గుర్తించడానికి ఇప్పటికే సైనిక దళాలు రంగంలోకి దిగాయని స్థానిక పత్రిక పేర్కొంది. అలాగే ప్రయాణికుల సహాయార్థం అత్యవసర సహాయ రైలును కూడా పంపినట్లు తెలిపాయి. లోకో పైలట్‌కు తీవ్ర గాయలైనట్టు అధికారులు ధ్రువీకరించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. కాల్పులు జరిగిన రైలులో 9 బోగీలు ఉన్నాయని, మొత్తం 500 మంది ఉన్నారని తెలుస్తోంది. అబ్–ఏ–గమ్ ప్రాంతంలోని టన్నెల్ నెంబర్ 8 వద్ద సాయుధులు రైలును ఆపి కాల్పులకు పాల్పడినట్టు పేర్కొన్నారు.

దాడి చేసింది మేమే!

ఈ దాడికి పాల్పడింది తామేనని బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌పీ) ప్రకటించింది. రైలు ప్రయాణికుల్లో వంద మందికి పైగా బందీలుగా తీసుకెళ్లామని, ఆరుగురు భద్రతా సిబ్బందిని కాల్చి చంపామని తెలిపింది. పాకిస్తాన్ సైన్యం ఆపరేషన్ ప్రారంభిస్తే బందీలుగా ఉన్న వారందరినీ చంపేస్తామని హెచ్చరించింది. ఈ గ్రూప్‌ను ఇప్పటికే పాకిస్థాన్ సహా యూకే, యూఎస్ కూడా నిషేధించడం గమనార్హం.

ఎందుకు దాడులు చేస్తోంది?



పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్- అఫ్ఘానిస్థాన్, ఇరాన్ సరిహద్దుల్లో ఉంది. పాకిస్థాన్ ప్రభుత్వం తమ ప్రావిన్సు పట్ల వివక్ష చూపుతోందని, అంతేకాదు ఖనిజాల దోపిడీకి పాల్పడుతోందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఆరోపిస్తోంది. పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం కోరుతూ తిరుగుబాటు చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు పాకిస్థాన్ ఆర్మీ దళాలపై, ప్రభుత్వ ప్రాజెక్టులపై బీఎల్‌ఏ దాడులు చేసింది కూడా. గతేడాది క్వెట్టా రైల్వే స్టేషన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 26 మంది మృతి చెందారు. 62 మంది గాయపడ్డారు.

# రాజ్యసభ వాయిదా.. లోక్‌సభలో ముగిసిన ప్రశ్నోత్తరాలు



న్యూఢిల్లీ : పలనాడు జ్యోతి: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండవ రోజైన మంగళవారం డిఎంకె నిరసనలతో రాజ్యసభ వాయిదా పడింది. డీలిమిటేషన్‌పై డిఎంకె ఎంపిలు ఆందోళన చేపట్టాయి. డీలిమిటేషన్‌పై చర్చ చేపట్టేందుకు ఆరోజు జాబితా చేసిన సభా కార్యకలాపాలను పక్కన పెట్టాలని కోరుతూ ప్రతిపక్ష ఎంపిలు 267 నిబంధన కింద నోటీసులు ఇచ్చారు. అలాగే నకిలీ ఓటరు ఐడి కార్డుల జారీ అవకతవకలపై చర్చించాలని బిజెడి, ఆప్ నోటీసులిచ్చాయి. అయితే ఈ నోటీసులు నిబంధనలకు అనుగుణంగా లేవంటూ 21 నోటీసులను చైర్మన్ హరివంశ్ నారాయణ్ తిరస్కరించారు. ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టడంతో సభను వాయిదా వేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సైతం నోటీసులను తిరస్కరించారు. అనంతరం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసింది.

ధర్మేంద్ర ప్రధాన్‌పై హక్కుల తీర్మానం ప్రవేశపెట్టిన డిఎంకె

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయనకు వ్యతిరేకంగా డిఎంకె ఎంపి కనిమొళి హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి ఎండిఎంకె ఎంపి వైకో మద్దతు తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడు ఎంపిలతో పాటు తమిళనాడు సిఎంను దుర్భాషలాడారని అన్నారు.

# మారిషస్ అధ్యక్షుడు, ఆయన సతీమణికి మోదీ గిఫ్టులు



పోర్ట్ లూయిస్,పలనాడు జ్యోతి : రెండు రోజుల అధికారిక పర్యటన కోసం మంగళవారం ఉదయం మారిషస్ చేరుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి అక్కడి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. మారిషస్ జాతీయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు మోదీ మారిషస్ వచ్చారు. ఇందులో భాగంగా దేశాధ్యక్షుడు ధరమ్ గోకుల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు, ఆయన సతీమణికి అరుదైన బహుమతులను మోదీ అందజేశారు. ప్రయాగ్‌రాజ్ ఇటీవల ముగిసిన మహా కుంభమేళా నుంచి తీసుకువెళ్లిన పవిత్ర గంగాజలాన్ని ధరమ్ గోకుల్‌కు అందించారు. వారణాసి నుంచి తీసుకువచ్చిన ప్రత్యేక బనారస్ చీరను హస్తకళాకారులు అందంగా తీర్చిదిద్దిన ఒక పెట్టెలో ఉంచి ధరమ్ గోకుల్ సతీమణి బృందా గోకుల్‌కు బహుకరించారు. దీనికి ముందు, మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గోలంతో మోదీ సమావేశమయ్యారు. ఆ దేశ జాతిపిత సీవోసాగర్ రామగోలం పేరుమీదుగా ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. ఉభయనేతలు మొక్కలు నాటారు. మిత్రుడు నవీన్‌తో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మోదీ ట్వీట్ చేశారు. 27 ఏళ్ల క్రితమే మారిషస్‌తో తనకు అనుభవం ఉందని, ఆ దేశానికి వచ్చినప్పుడల్లా మినీ ఇండియాకు వచ్చినట్టే ఉంటుందని చెప్పారు. చివరిసారిగా ప్రధాని హోదాలో 2015లో మారిషస్ నేషనల్ డేలో మోదీ పాల్గొన్నారు.

# టార్పాలిన్ హిజాబ్‌లు వేసుకోండి : కేంద్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు



అలీఘర్ : పలనాడు జ్యోతి: టార్పాలిన్‌తో హిజాబ్‌లను వేసుకోండి అని కేంద్ర మంత్రి రఘురాజ్ సింగ్ మంగళవారం ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. హెూలీ వేడుకల కారణంగా అసౌకర్యం కలగకుండా ఉండాలంటే ముస్లింలు టార్పాలిన్‌తో చేసిన హిజాబ్‌లు ధరించాలని వ్యాఖ్యానించారు. కాకతాళీయంగా ఈ ఏడాది హెూలీ పండుగ రంజాన్ నెలలోని రెండవ శుక్రవారం నాడే వచ్చింది. హెూలీ వేడుకలు, జుమా నమాజ్ (ఫ్రైడే ప్రేయర్స్ ) యుపి ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, కానీ కొంతమంది తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారని కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రి రఘురాజ్ సింగ్ పేర్కొన్నారు.

అక్కడి మహిళలు (ముస్లిం మహిళలకు సూచిస్తున్నట్లుగా) హిజాబ్ ధరించాలని, మసీదులను టార్పాలిన్‌తో కప్పాలని, ముస్లిం పురుషులు టార్పాలిన్‌తో హిజాబ్‌లు తయారు చేసుకుని, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లవచ్చని అన్నారు. అప్పుడు అసౌకర్యం ఉండదని, సులభంగా నమాజ్ చేయవచ్చని వ్యంగ్యంగా పేర్కొన్నారు. 'సనాతన ధర్మం'లో హెూలీ విశ్వాసంతో కూడిన వేడుకని, ఉత్సవంలో పాల్గొనేవారిని నిర్దిష్ట పరిధిలోనే రంగులు చల్లుకోవాలని చెప్పలేమని అన్నారు.

యుపిలోని సంభాల్ ఎస్పి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో ఈ వివాదం ప్రారంభమైంది. హెూలీ వేడుక ఏడాదికి ఒక్కసారే మాత్రమే వస్తుందని, జుమా నమాజ్ సంవత్సరానికి 52 సార్లు నిర్వహిస్తారని, హెూలీ రంగులను అసౌకర్యంగా భావించేవారు ఇళ్లలోనే ఉండాలని సంభాల్ ఎస్పి అనుచిత వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమర్థించడం గమనార్హం. హెూలీ వేడుకల కారణంగా ఇప్పటికే యుపిలోని పలు మసీదులు నమాజ్ సమయాలను మార్చుకున్నాయి.

హెూలీ రోజున మసీదులు జుమా నమాజ్‌ను మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించాలని లక్నోలోని ఈద్గా ఇమామ్ సూచించారు. ముస్లింలు సమీపంలో ఉన్న మసీదుల్లో నమాజ్ చేయాలని, దూరంగా ఉన్న మసీదులకు వెళ్లవద్దని సూచించారు.

# కర్ణాటక అసెంబ్లీలో సంచలనం రేపుతున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



బెంగళూరు, పలనాడు జ్యోతి : కర్ణాటక అసెంబ్లీలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అంశం చర్చకు వచ్చినప్పుడు, ఈ వివాదం తీవ్రరూపం దాల్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వ్యాఖ్యలు, గ్యారెంటీల అమలుకు సంబంధించిన వివాదాలను మరింత పెంచాయి. కర్ణాటక బీజేపీ నేత ఆర్. అశోక్, గ్యారెంటీల అమలుకు నిధుల సమకూర్చడం ఎంత సవాలు అని రేవంత్ రెడ్డి చెప్పిన విషయం గుర్తు చేసుకుంటూ, అదే సమయంలో కర్ణాటక ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

రేవంత్ రెడ్డి గ్యారెంటీలపై చేసిన వ్యాఖ్యలు

రేవంత్ రెడ్డి, తెలంగాణలో గ్యారెంటీల అమలును కష్టమైన విషయం అని అంగీకరించారు. ఆయన ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో జరిగిన ఒక మీడియా సమావేశంలో చెప్పారు. గ్యారెంటీల అమలును ప్రభుత్వానికి తప్పుదారి పట్టే భారం కంటే ఎక్కువగా తీసుకుంటుందని ఆయన భావించారు. అలాగే, ఆర్. అశోక్ కంటే ముందుగా, ఆయన గ్యారెంటీల అమలుకు సంబంధించిన వ్యయాన్ని కర్ణాటకలోపల మాత్రమే చర్చించడానికి వైఖరి కొనసాగించారు.

కర్ణాటక బీజేపీ విమర్శలు

కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా ఆర్. అశోక్ మరియు కృష్ణప్ప, తెలంగాణ గ్యారెంటీల అమలుకు సంబంధించిన విమర్శలు చేస్తూ, రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బలంగా తప్పుబట్టారు. వీరి ప్రకటన ప్రకారం, గ్యారెంటీలకు సంబంధించి భారీ నిధులను వెచ్చించడం ప్రభుత్వానికి భారంగా మారిపోవడం అనేది అంగీకరించలేని విషయమని వారు తెలిపారు.

కర్ణాటకలో 5 గ్యారెంటీలను అమలు చేయడానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కేబినెట్ సభ్యులుగా నియమించి, దానిపై కోట్ల రూపాయలు ఖర్చు చేయడం వల్ల, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అసమర్థతను అంగీకరించారు. ఇది తెలంగాణ గ్యారెంటీల అమలులో అనేక రకాలుగా విడదీయబడిన అంశం.


ఎన్ని కోట్లు ఖర్చు చేస్తారు?

ఈ వివాదం పట్ల కర్ణాటక బీజేపీ సభ్యులు కూడా స్పందించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ కోసం గ్యారెంటీల అమలుకు ప్రభుత్వ ఖర్చులు ఎంత అవుతున్నాయి అనేదాని గురించి చర్చించారు. కర్ణాటక బీజేపీ సభ్యుడు సతీష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు పార్టీ సభ్యులను నియమించి, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.

సమాధానం: కాంగ్రెస్, బీజేపీ వ్యవహారాలు

ఈ వివాదం కర్ణాటకలో తీవ్రంగా చర్చించబడుతోంది. (మిగతా 5 లో)

# చెన్నైకు ఎల్లో అలర్ట్ - 4 జిల్లాలో అతి భారీ వర్షాలు



చెన్నై : పలనాడు జ్యోతి: దక్షిణ తమిళనాడుకు చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం కీలక హెచ్చరికలను జారీ చేసింది. మంగళవారం దక్షిణ తమిళనాడులోని కన్యాకుమారి, తెన్కాసి, తిరునెల్వేలి, తూత్తుకుడి నాలుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఆర్ఎంసీ తెలిపింది. రాష్ట్ర రాజధాని చెన్నైకు ఆర్ఎంసీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం చెన్నైలో మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. హిందూ మహాసముద్రం, నైరుతి బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అల్ప పీడన ప్రభావంతో ఉష్ణోగ్రతలు తగ్గి ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. శివగంగ, పుదుకోట్టై, రామనాథపురం, తిరువారూరు జిల్లాలో కూడా వానలు కురిసే అవకాశం ఉందని ఆర్ఎంసీ పేర్కొంది. ఈ తుపాన్ ప్రభావంతో బుధవారం కూడా వివిధ ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉందని అంచనా వేసింది. కన్యాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాలో బుధవారం భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేశారు. వర్షం, తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించే విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. భారీ వర్షం కురిసే సమయంలో అలాగే తుపాన్ తీరం సమయంలో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లద్దని.. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.12.03.2025

# సర్ సివి రామన్ విద్యార్థుల ప్రతిభ




అమలాపురం పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11: ప్రతిష్టాత్మక సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామ్స్ లో అమలాపురం సర్ సి.వి. రామన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రధమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించారు. వీటితోపాటు రాష్ట్ర స్థాయిలో 100కు పైగా విద్యార్థులు స్టేట్ ర్యాంకులు , 300 పైగా డిస్ట్రిక్ట్ స్థాయి ర్యాంకులు సాధించి సర్ సివి రామన్ పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేశారు.పాఠశాలకు వరుసగా మూడోసారిబెస్ట్ స్కూల్ అవార్డు రావడం, సర్ సివి రామన్ విద్యార్థులు ఈ స్థాయి ప్రతిభను కనబరచడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు విద్యార్థులు అభినందించారు. పాఠశాలకు వరుసగా మూడోసారి బెస్ట్ స్కూల్ రావడం, విద్యార్థులు సాధించిన విజయం పట్ల తల్లితండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కె. పెద్దిరాజు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలపై కమిషనర్ కు వినతిపత్రం -దేవాదుల



అమలాపురం పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి11 :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి పట్టణ మున్సిపల్ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కె వి ఆర్ ఆర్ రాజుకి వినతిపత్రం అందజేశారు, ప్రస్తుతం అమలాపురం పట్టణంలో 30 వార్డుల్లో దోమల బెడద ఎక్కువగా ఉన్నదని,డెంగు మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయని,వార్డుల్లో దోమలు బెడదకు పాగింగ్ మిషన్ ద్వారా స్ప్రే చేయాలని, పట్నంలో డ్రైన్లు పూడికతీత లేనందున దోమలబెడదా ఎక్కువగా ఉన్నదని, అమలాపురం మున్సిపాలిటీ కి మలేరియా డిపార్ట్మెంట్ ఉన్నదని, ఒక వార్డు హెల్పర్ మాత్రమే ఉ న్నారని, సిబ్బంది కొరత తీర్చాలని, పట్టణ మున్సిపల్ వర్కర్ల క్లిప్ క్లీన్ ( తడి చెత్త పొడి చెత్త) వాహనదారులకు సకాలంలో జీతాలు చెల్లించాలని, ప్రస్తుతము పట్టణంలో త్రాగునీటి సమస్యను సారించాలని, కొన్ని వార్డులలో నీటి ఏద్దడీ ఎక్కువగా ఉ న్నదని,నీటి ఎద్దడి ఉన్న వార్డులలో ట్యాంకర్ సదుపాయంతో నీటిఏద్దడి నివరించాలని పల్లు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా బాబా,కో నుకు వెంకటేశ్వరరావు, పితాని బేబీ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొటాక్ మహీంద్రా బ్యాంక్ లో మహిళా దినోత్సవ వేడుకలు




పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ :మార్చ్ 11: పెనుగొండ కొటాక్ మహీంద్రా బ్యాంక్ లో సోమవారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మేనేజర్ ఓసూరి పూర్ణమాధవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి రచయిత ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ బాలచందర్ సాదే ప్రముఖ వైద్యులు డా.బివియస్ సూర్యనారాయణరాజు శ్రీమతి భూపతిరాజు బంగారాయమ్మ డా. కలిదిండి అన్నపూర్ణ శ్రీమతి ఉషశ్రీ అప్పారావు డియస్ ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ శమంతకమణి పాల్గొని మహిళల పురోభివృద్ధి వివిధ రంగాలలో చేస్తున్న కృషిని కొనియాడారు. ముఖ్య వక్త డా. బాలచందర్ మహిళల విశిష్టతను కవితలు గేయాలు పద్యాలు ఆలపించి సభను పరవశింప చేశారు .

అనుబంధం చూపించి ఆత్మీయత పెంచగలరు
అనురాగంతో వైరిని ధరలో జయించగలరు
సహనమూర్తులై మీరు శాంతిని స్థాపించగలరు... అంటూ మహిళల అభ్యున్నతిని విశిష్టతను శ్లాఘించారు. అసిస్టెంట్ మేనేజర్ వేంకటేశ్వరరావు మేనేజర్ మాధవి అతిథులకు, పాల్గొనిన మహిళలందరికీ బహుమతీ ప్రదానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



ముప్పాళ్ళ,పలనాడు జ్యోతి:- మండలం లోని తొండపి, రుద్రవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఓ అరుణ మాట్లాడుతూ రైతులందరూ గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందన్నారు. దీని కొరకు ఆధార , సర్వే నెంబర్ , ఫోన్ కావాలని తెలియచేసారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొనడం జరిగింది.

# భాష్యం పాఠశాలలో ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే"



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 11: భాష్యం పాఠశాల నందు ఘనంగా''గ్రాడ్యుయేషన్ డే''నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగాపెనుగొండఎస్.వి.కె.పి. కాలేజ్ అండ్ డాక్టర్ కె. ఎస్. రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్,యమ్ డి డాక్టర్ కలిదిండి రామచంద్ర రావు పాల్గొన్నారు. భాష్యం పాఠశాలలో సోమవారం ప్రీకేజీ మరియు ఐదో తరగతి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే"నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ ఎన్ వెంకట అప్పారావు మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో విద్యాభ్యాసన అనేది కీలకమైనది, ఈ విద్యాభ్యాసనలో ప్రీకేజీ మరియు ప్రాథమిక విద్య అనేది అత్యంత కీలకమైనది. ఆ దశలో తల్లిదండ్రులను, గురువులను, పిల్లలు ఆదర్శంగా తీసుకుంటారు. వారినిచూసిఅనుకరిస్తారు. కాబట్టి వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనదేనని వివరించారు. ఈ సమయంలో విద్యార్థుల అనుకరణకు వీలుగా ఉపాధ్యాయుల బోధన ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలతో ఉత్సాహం నెలకొంటుందని, చదువుపై ఆసక్తి ఏర్పడుతుందని అన్నారు. పిల్లలకు చక్కని ఆహారాన్ని ఇస్తూ, క్రమశిక్షణతో ఒత్తిడి లేని విద్యను, విలువలను అందించమని కోరారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆడి పాడి చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రీకేజీ మరియు ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డ్రెస్ వేసి, అకాడమిక్ విద్యను పూర్తి చేసినందుకు గాను గ్రాడ్యుయేషన్ పట్టాను ముఖ్య అతిథి చేతుల మీదుగా వారికి బహుకరించారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ ఏశ్రీమన్నారాయణ రెడ్డి చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణిరోజాజీఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.


# ఆవిర్భావ దినోత్సవం పండగ వేడుకలు ఘనంగా జరపాలి.



అమరావతి పల నాడు జ్యోతి పిఠాపురం చిత్రాడలో మార్చి 14న జరగబోయే జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు జన సైనికులు అధిక సంఖ్యలో కదలి రావాలని పెదకూరపాడు నియోజకవర్గ లీగల్ సెల్ జనసేన నాయకులు బయ్యావరపు నరసింహారావు కోరారు. ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగల జరుపుకునేందుకు అందరం కలిసికట్టుగా వెళ్లి మన మద్దతు తెలిపాలని ఆయన కోరారు. మంగళవారం తన కార్యాలయంలో నరసింహారావు ప్రత్యేక సమావేశం నిర్వహించి జన సైనికులను ఆహ్వానించారు.

# ఎం ఎస్ ఎం ఈ సంస్థలకు ఇన్సెంటివ్స్ సకాలంలో ఇవ్వాలి

## వంక రవీంద్రనాథ్ (వైసిపి) శాసన మండల సభ్యులు



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: తణుకు: మార్చి 11: ఎం ఎస్ ఎం ఈ సంస్థలకు ఇన్సెంటివ్స్ సకాలంలో ఇవ్వాలని, దీనికి తోడు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన గ్రామీణ ఎం ఎస్ ఎం ఈ సంస్థకు చేరాలని సూచించారు. ఇన్సెంటివ్స్ ఇచ్చే విషయంలో పూర్తి ట్రాన్సరెన్సీ ఉండాలని , ముందుగా శాంక్షన్ ఆయనవి, ముందుగా ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం లో జగనన్న బడుగు వికాసం పథకంలో అనేక ఎస్సీ , ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన ఎం ఎస్ ఎం ఈ లు బస్ లు కొనుగోలుచేసుకొని, ఆర్టీసీ ద్వారా రూట్ లలో తిప్పుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం ఇచ్చే రాయితీ 50% వెంటనే చెల్లించాలి అని ,ఇది ఆలస్యం ఐయితే పేద వర్గాలకు చెందిన ఎం ఏ ఎం ఏ ఈ లు ఆర్థికంగా నష్ట పోయే ప్రమాదం ఉ ందని ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిల్ లో ప్రవేశ పెట్టే బిల్స్ అప్పటికప్పుడు ఇవ్వడం మూలంగా, బిల్స్ పై సూచనలు, సలహాలు ఇవ్వడానికి అవకాశం లేదు. ఇకనుండి బిల్స్ పేపర్స్ ను ముందుగా కౌన్సిల్ సభ్యులకు సర్కులేట్ చేయాలని రవీంద్ర నాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.స్థానికి సంస్థల ప్రతినిధులైన ఎంపీటీసీ, జీపీటీసీ సభ్యులకు, గ్రామ సర్పంచులకు గౌరవ వేతనాన్ని పెంచాలని, ముఖ్యమంత్రి గత సంవత్సరం వేతనాన్ని పెంచుతాను అని హామీని అమలు చేయాలని రవీంద్ర నాథ్ కోరారు.

# మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ లకు టెండర్లు పిలవాలి

## పిచ్చాటూరు, బి.ఎన్ కండ్రిగలలో బాలికల హైస్కూల్ ఏర్పాటు చేయాలి
## జడ్పీ హైస్కూల్ లను సమగ్రంగా అభివృద్ధి చేయాలి
## అసెంబ్లీలో తన వాణిని వినిపించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు పలనాడు జ్యోతి తన సత్యవేడు నియోజకవర్గంలో మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీలో స్పీకర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని పిచ్చాటూరు మండలం ముడియూరు, సత్యవేడు మండలం చమర్తి కండ్రిగ లలో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైయ్యిందన్నారు. వాటికి త్వరగా టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించి పూర్తి చేయాలని, తద్వారా స్థానిక ప్రజలను, రైతులను ఆదుకున్నవారవుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తన నియోజకవర్గంలోని పిచ్చాటూరు, బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రాలలో భారీ సంఖ్యలో విద్యార్థులు ఉన్నారని, ఈ రెండు మండలాలలో బాలికలకు ప్రత్యేకంగా ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలని స్పీకర్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే బుచ్చినాయుడు కండ్రిగ,



నారాయణవనం, నాగలాపురం మండలాలతో పాటు నియోజకవర్గంలో మిగిలిన జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం పనులు అర్ధాంతంగా నిలిచిపోయి ఉన్నాయని, వాటిని పూర్తి చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం సభలో వివరించారు. వరదయ్యపాలెంలో బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ నిర్మాణ పనులు చేపట్టాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని ఎమ్మెల్యే కోరారు

# జిల్లా కలెక్టరేట్ లో విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ ప్రారంభం





అమలాపురం పలనాడు జ్యోతి స్టాప్ రిపోర్టర్ మార్చి 11: స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక విదేశాలకు వలస వెళ్లి తమ కుటుంబాలను పోషించుకోదలచిన వారికి అన్ని విధాల సౌకర్యవంతమైన చట్టబద్ధంగా మార్గ నిర్దేశం చేసేందుకు స్థానిక కలెక్టరేట్లో విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ (కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ ను ఆయన జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి, ఆర్డీవోలు కె మాధవి, పి శ్రీకర్, డి అఖిల లు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి విదేశాలకు వలస వెళ్లి జీవనోపాదులు పొందాలనుకునేవారికి అన్ని విధాల చట్టబద్ధంగా విదేశాలలో ఉన్న అవకాశాలు పాస్ పోర్టు వీసాలు పొందేందుకు గల మార్గాలను సూచించడంతోపాటు అన్ని విధాల గైడెన్స్ ఇస్తూ ఎటువంటి మోసాలకు గురికాకుండా సురక్షితంగా ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ కేంద్రం ఒక వరంగా నిలుస్తుందన్నారు. విదేశాలకు వెల్లదలచిన వారు విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన వారు మరల తిరిగి వెళ్ళేందుకు ఈ కేంద్రం తగిన చట్టబద్ధత కలిగిన సహకారాన్ని సలహాలను అందిస్తుందన్నారు. గతంలో ఏజెంట్లు సంస్థలు తరపున విదేశాలకు వెళ్లి ముందుగా సూచించిన ఉద్యోగం కాకుండా వెట్టి చాకిరీ పనులకు నియమించడం జరిగేదని అదే విధంగా సందర్శన వీసాలతో ఏజెంట్లు పంపుతూ పలు మోసాలకు పాల్పడే వారిని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొనిఈ కేంద్రాన్ని స్థానికంగా ఆరుగురు సిబ్బందితో పూర్తి సమాచారాన్ని సపోర్ట్ ను అందించే విధంగా నెలకొల్పడం జరిగిందన్నారు.ఇకపై విదేశాలకు వెళ్లదలచినవారు తప్పనిసరిగా ఈ కేంద్రాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా విదేశాలు వెళ్లేందుకు ఉన్న అవకాశాలను ఉద్యోగాలను పొందేందుకు మార్గనిర్దేశం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ నోడల్ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి, సమన్వయకర్త గోళ్ళ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య రంగ పునాదులు పటిష్టం చేయండి

- మన బడి- మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు.
- జీవో నెంబర్ 117 రద్దు చేసి పాఠశాల విద్యకు ఊపిరి పోశారు.
- మనబడి మన భవిషత్తు పథకంలో చేపడుతున్న స్కూళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయండి.
- శాసనసభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.

కోవూరు( పలనాడు జ్యోతి ) మార్చి 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు శాసన సభ్యురాలు ఈరోజు శాసనసభలో మాట్లాడుతూ మన బడి- మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి ధన్యవాదాలు తెలియచేసారు. మంగళవారం ఆమె శాసనసభలో క్షేత్ర స్థాయిలో విద్యారంగ సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పునాది బాగుంటే భవనం పటిష్టంగా ఉంటుంది అన్నట్టు బడులు బాగుంటే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందన్నారు.పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన విద్యాబోధన అందిస్తే విద్యార్థుల భవిష్యత్ బావుంటుందన్నారు.విద్యారంగంలో విన్నూత్న సంస్కరణలు చేస్తూ ప్రజలు అధికారంఇచ్చింది ప్రజాసేవ చేయడానికే అని చేతల్లో చూపుతున్న మంత్రి నారా లోకేష్ ని ఆమె అభినందించారు. విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులను ఒకే వేదికపై తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వ విద్యా రంగాన్ని మంత్రి లోకేష్ బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. జీవో నెంబర్ 117 రద్దుతో



పాఠశాల విద్యకు ఊపిరి పోశారని అలాగే మనబడి మన భవిషత్తు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులు త్వరతగతిని పూర్తి చేయాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంపై మహారాష్ట్రలో మజి శిక్వాన్, ఢిల్లీలో 'శిక్షా జాగృత అభియాన్' అనే కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్న తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూడా ఉపాధ్యాయులకు అధునాతన టెక్నాలజీపై శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలనిసూచించారు. 2027 నాటికి కోవూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠాశాలలో విద్యుత్ సౌకర్యం, సురక్షిత త్రాగునీరు అందించడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మత్స్యా సంపద యూనిట్లు సజావుగా నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

కృష్ణా : పలనాడు జ్యోతి:జిల్లాలో మత్స్య సంపద యూనిట్లు సజావుగా నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ .. కలెక్టరేట్లోని వారి చాంబర్లో మత్స్య సంపద యూనిట్లు నెలకొల్పుటకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన 2020-21 సంవత్సరంలో మొదలై 2023-24 సంవత్సరంతో ముగుస్తోందన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2.60 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో పడవలు, వలలు, చేపల కియోస్కుల నిర్మాణం, ఐస్ పెట్టెల



మూడు చక్రాల వాహనాలు, చేపల పట్టు పరికరాలు, రిటైల్ మార్కెట్లు తదితర 812 పశుసంపద యూనిట్లు మంజూరు చేసిందన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము తూర్పుకనుపూరు గ్రామం,చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా.



నెల్లూరు పలనాడు జ్యోతి మార్చి11 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో ముత్యాలమ్మ జాతర జరుగును జాతర మహోత్సవ ఆహ్వానము 25-3-2025 నుండి 28-3-2025 వరకు జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును. 25-3-2025 మంగళవారం జాతర ప్రారంభం, శ్రీ పోలేరమ్మ వారి నిలపు సా 6:00 గం౹౹ఎలకు అమ్మవారికి ఆర్థ రథంపై సింహవాహన సేవ 26-3-2025 బుధవారం యారా,శ్రీ గురునాథస్వామి అంకమ్మ వార్ల ఉత్సవము, గొల్లల వేడుకలు. 27-3-2025 గురువారం శ్రీ గురునాథస్వామి ఉత్సవము. 28-3-2025 శుక్రవారం పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవము.కావున భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి తరించవలసినదిగా ప్రార్ధన. ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమములు కలవు. జంతు బలులు నిషేధించమైనది. కే నవీన్ కుమార్ కార్యనిర్వహణ అధికారి. ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము తూర్పుకనుపూరు గ్రామం,చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా.

# యువత పోరును విజయవంతం చేయండి ఆదాల ప్రభాకర్ రెడ్డి



నెల్లూరు( పలనాడు జ్యోతి ) మార్చి 11శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లానెల్లూరులోమార్చి12వ తారీకున వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'ను విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కలెక్టర్ కు మెమరాండం ఇచ్చే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి కక్ష సాధింపులకు ఇచ్చే ప్రాధాన్యతను పక్కనపెట్టి, ఇప్పటికైనా విద్యార్థుల ఆవేదన చూసి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల12న యువత పోరుబాట కార్యక్రమంలో అన్నివర్గాల వారు పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం భృతి, ఉద్యోగాలు ఏవీ ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.

# నీటి ఎద్దడి రాకుండా ఆండ్ర నుంచి నీరు విడుదల



విజయనగరం:పలనాడు జ్యోతి: వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలుతీసుకుంటున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఆండ్ర జలాశయం నుండి నీటిని విడుదల చేయించినట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఆయన ఆదేశాలతో ఈఈ టి. రాయల్ బాబు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు ఆండ్ర ప్రాజెక్టు వద్దకు వెళ్లి, అక్కడ విడుదలవుతున్న నీటి ప్రక్రియను పరిశీలించారు. ఆండ్ర ప్రాజెక్టు గేట్ నెంబర్ 2 నుండి ఈ మేరకు నీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచనలతో ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రతి ఏడాది వలె ఈసారి కూడా నీటి విడుదలకు చొరవ చూపాలని కోరగా, అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టారు. ఆండ్ర జలాశయం నుండి నేరుగా మర్రివలస, పిట్టాడ, మెంటాడ, గజపతినగరం, డోలపేట, జీవపేట మీదుగా మొత్తం 40 కిలోమీటర్లు ప్రవహించి నెల్లిమర్ల వద్దనున్న చంపావతి నది వాటర్ ప్రాజెక్ట్స్ వద్దకు చేరుతుంది. అక్కడ ఎన్ ఫిల్ట్రేషన్ ఊటబావుల వద్ద నుండి నెల్లిమర్ల మాస్టర్ పంప్ హౌస్ ద్వారా విజయనగరం నగరపాలక సంస్థకు నీటి పంపిణీ జరుగుతుందని కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ సందర్భంగా తెలిపారు.

# పురుగులను తొలి దశలోనే నియంత్రించకపోతే దిగుబడి తగ్గుతుంది



కావలి పలనాడు జ్యోతిబోగోలు మండల పరిధిలోని జువ్వలదిన్నె గ్రామం లో ఉన్న మామిడి మరియు ఉద్యాన పంటలను మంగళవారం ఉద్యాన అధికారి యం సుధామయి మరియు ఉరిమి అగ్రి ఎ. ఐ అగ్రీ సొల్యూషన్స్ వారు సందర్శించారు. అనంతరం మామిడి నీ ఆశించే నల్ల తామర పురుగు , తేనే మంచు పురుగు వివిధ తెగులు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్ల తామర పురుగు ఎక్కువగా మిరప మరియు మామిడి తోటలో ఉందని, ఎక్కువగా రసాయన ఎరువులు పిచికారీ చేయడం వలన వీటి ఉధృతి ఎక్కువ అవుతుంది అని అన్నారు. ఈ పురుగులను తొలి దశలోనే నియంత్రించకపోతే దిగుబడి తగ్గుతుంది అన్నారు. నల్ల తామర పురుగులు నియంత్రణకు కానుగ సోపు 7.5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. లీటర్ నీటికి అజాడిరాక్టిన్ 3000 ను 3 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలి అని నీలం మరియు పసుపు జిగురు అట్టలు చెట్టుకు కనీసం ఒక అట్ట అమర్చడం వలన తెల్లదోమ మరియు తామర పురుగు యొక్క ఉధృతిని తగ్గిస్తాయి అని తెలిపారు. తామర పురుగు నివారణకు లీటర్ నీటి కి థయామెథాక్సామ్ 25 % 0.5 మి. లీ లేదా ఫిప్రోనిల్ 1.5-2 గ్రా లేదా స్పినోసాడ్ 0.3 మి. లీ మార్చి మార్చి పిచికారి చేయాలి అన్నారు. తేనే మంచు పురుగు నివారణ కు ఒక లీటర్ నీటికి బుప్రొఫెజిన్ 2 లేదా పిమెట్రోజైన్ 0.6 చొప్పున కలిపి పిచికారి చేయాలి అని ఈ సందర్భంగా మామిడి పంట సాగు చేసే రైతులకు వివరించారు. ఉరిమి అగ్రీ సొల్యూషన్స్ సీఈఓ గోపి గారు భూసార పరీక్షల గురించి డ్రోన్స్ తో కెమికల్ పిచికారి విధానం డెమో ను మామిడి లో రైతులకు చూపించారు.

# మున్సిపల్ కమిషనర్ యం.సూర్య తేజను కలిసిన దళిత నేతలు



నెల్లూరు( పలనాడు జ్యోతి )మార్చి 11వ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో అక్రమ కట్టడాలను తొలగించాలని వినతిపత్రం అందజేసిన కొప్పాల రఘు నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ యం.సూర్య తేజను మంగళవారం వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం,మైనారిటీ యునైటెడ్ ఫారం రాష్ట్ర అధ్యక్షులు కుదుముల సుబ్బారావు. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో డ్రైనేజీ కాలువలను ఆక్రమించి షాపులు ఏర్పాటు చేయడంతో మురికి నీరంతా నిలువ కావడంతో దోమలు విపరీతంగా పెరిగి పట్టణ ప్రజలకు మరియు చిన్నపిల్లలపై సైరవిహారం చేసి దోమకాటుకు గురై అనేక రకాల అనారోగ్యాల పాలు కావడం జరుగుతుందని తెలిపారు. 21, 22వ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న బీ.వి నగర్, పోస్ట్ ఆఫీస్ వీధిలో కొందరు రోడ్లను సైతం ఆక్రమించి డ్రైనేజీ కాలువలపై షాపులు ఏర్పాటు చేసుకొని రాకపోకల ఇబ్బందులు కలుగ చేస్తూ మలమూత్రాల విసర్జన మురికి నీరుని రోడ్లపై పారే విధంగా వ్యవహరిస్తూ ఎస్సీ,ఎస్టీల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని వెంటనే ఆ యొక్క అక్రమ కట్టడాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి కొండయ్య, మోహన్ రావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు ప్రతిభ క్విజ్ ప్రోగ్రాం పోటీల్లో తిరుమల ఆక్స్ఫర్డ్ 8వ తరగతి విద్యార్థి సిహెచ్ శశిధర్ కి మొదటి బహుమతి అందజేశారు



పలనాడు జ్యోతి పిడుగురాళ్ల పల్నాడు జిల్లా స్థాయి, ఈనాడు ప్రతిభ పోటీల్లో భాగంగా జరిగిన క్విజ్ ప్రోగ్రాం లో పిడుగురాళ్లకు పట్టణంలోని తిరుమల ఆక్స్ఫర్డ్ సంబంధించిన 8వ తరగతి విద్యార్థి ,శశిధర్ మొదటి బహుమతి గెలుచుకున్నాడు, పాఠశాల మండల స్థాయి నుంచి మంచి ప్రతిభ చూపి, జిల్లా స్థాయికి చేరుకొని, అక్కడ కూడా మంచి ప్రతిభతో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు శశిధర్, అందుకు గాను తిరుమల ఆక్స్ఫర్డ్ డైరెక్టర్ బోల్ల గిరిబాబు ప్రిన్సిపాల్ నరేష్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, ఆక్స్ఫర్డ్ పాఠశాలను జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చినందుకు అభినందనలు తెలియజేశారు, మొదటి బహుమతి పల్నాడు జిల్లా డిఇఓ చేతుల మీదుగా అందుకున్నాడు,

# ఈ నెల స్కూల్ కాంప్లెస్ లు రద్దు చెయ్యాలి - ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు

విజయనగరం టౌన్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షల సమయం అయిందువలన ఈ నెల క్లస్టర్ మీటింగులు రద్దు చెయ్యాలనీ ఉత్తరాంధ్ర ఉపాద్యాయ ఎమ్మెల్సీగాదె.శ్రీనివాసులు నాయుడు మంగళవారం ఒక ప్రకటనలోప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 17 నుంచి పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్న0దువలన సబ్జెక్టు రివిజెన్ చెయ్యడం, ధైర్యం చెప్పడం, విద్యార్థులకు ఉపాద్యాయులు ప్రతిక్షణం అందుబాటులో ఉండాలి కనుక క్లస్టర్ మీటింగ్ వలన విద్యార్థులు టీచర్స్ అందుబాటులో లేక మానసికంగా ఇబ్బ0డిపడతారన్నారు.

# మానసికోల్లాసానికి క్రీడలు దోహదం - ఆచార్య కంచర్ల గంగాధరరావు,





పలనాడు జ్యోతి న్యూస్ ఏ ఎన్ యూ నాగార్జున వర్సిటీ దిన దిన ప్రవర్ధ మాన మగుతూ అర్ధ శతాబ్దికి చేరువలో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో వి కా స సేవలు ఎంతో అభినందనీయం అని ఎ ఎన్ యు తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు వి కా స సభ్యులను కొనియాడారు.వర్సిటీ లో వి కా స పాత్ర అనిర్వచనీయం అని అనేకమైన అభివృద్ధి అంశాలకు వి కా స నే వర్సిటీ కి ఆధారమని హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం వి కా స ఆధ్వర్యంలో వర్సిటీలోని నాన్ టీచింగ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం "వి కా స" ఆధ్వర్యంలో రెగ్యులర్,టైమ్ స్కేల్,ఎన్ ఎమ్ ఆర్, దినసరి వేతన , కాంట్రాక్ట్ అధ్యాపకేతర ఉద్యోగులకు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ 2025 లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ ఎన్ యు పురోగమనం లో వి కా స దే అగ్రభాగం అనీ వికాస సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను తప్పక తీసుకుని ఆచరణలో పెడతామని వికాస కార్య వర్గానికి భరోసా ఇచ్చారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఉద్యోగులలో పనుల వత్తిడి తగ్గించుకోడానికి,ఐక్యతను పెంపొందించడానికి వికాస చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరం అని ఆయన కితాబిచ్చారు.తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం వికాస సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రవేశాల విభాగం సంచాలకులు ఆచార్య పి బ్రహ్మజీ,ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య పి పి ఎస్ ఎల్ పాల్ కుమార్ గౌరవ అతిదులు గా పాల్గొన్నారు.వికాస ప్రెసిడెంట్ ప్రసాద్,సెక్రటరీ జె శ్రీనివాసరావు, వికాస కార్యవర్గ సభ్యులు సమిష్టిగా కలసికట్టుగా నిర్వహిస్తున్న ఈ క్రీడల పోటీలు వర్సిటీలోని అందరినీ ఆకట్టుకుంటున్నాయి.కోలాహలంగా జరుగుతున్న ఈ పోటీలను అధ్యాపక అధ్యాపకేతర,విద్యార్థినీ విద్యార్థులు తీరిక వేళల్లో వచ్చి క్రీడలను వీక్షిస్తూ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వై. సి. పీ ధర్నా పై టి. డి . పి నాయకులు విలేకర్ల సమావేశం..




విడవలూరు (పలనాడు జ్యోతి,)మార్చి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామంలో రైతులకు మరియు రైతుల సమస్యల గురించి వైసిపి ప్రభుత్వం మాట్లాడుతుంటే నవ్వులు పాల్గొని కదా ప్రభుత్వంలో వారు రైతులని ఎలా మోసం చేశారు మరియు వారి వలన రైతులు ఎలాంటి కష్టాల్లో మొలికారు అందరికీ తెలిసిన విషయమే.. మాజి ముఖ్యమంత్రి తమ మేనిఫెస్టోను కురాన్ బైబిల్ భగవద్గీతలతో పోలుస్తూ హామీ ఇచ్చిన 3000 కోట్లు నిధి నుండి ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాలో ఖాళీ రైతులకు చేర్చిన విషయం లేనిదే.. అటువంటి ప్రభుత్వం రైతుల సమస్యల గురించి మాట్లాడుతుంటేనే స్థానిక ప్రజలు నవ్వుతున్నారు..! 2019 నుండి 2023 వరకు వైఎస్ఆర్సిపి పాలనలో రైతులకు ఒక్క న్యాయం కూడా జరిగినట్టు లేదు..! ఈనాడు రైతులకు వచ్చిన తగు గిట్టుబాటు ధరల సమస్యలను మా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిల్లా కలెక్టర్ తో సమావే వెంటనే జరగవలసిన పనులను జరిపించాలని మరియు వాటికి తెగ కార్యక్రమాలు కూడా మొదలుపెట్టడం జరిగింది త్వరలోనే వాటి యొక్క పూర్తి వివరాలు ప్రజలకు మరియు రైతులకు తెలుస్తాయి.. ! రైతులకు ఉన్నటువంటి కొనుగోలు కార్యాలయంలో రైతులకు గిట్టుబాటు ధరలు ఉన్నటువంటి రెండు రకాల ధాన్యాన్ని రైతుల గిట్టుబాటు ధరలు అమ్మకానికి సిద్ధం కావాలని మిగిలిన రకాల ధాన్యాలకు కూడా అదే గిట్టుబాటు ధరలు తీసుకొస్తాను.. మరియు వ్యవసాయ అధికారి తో కూడా చర్చలు జరుపు ఈ సమస్యలకు పరిష్కారం తీసుకొస్తానని ఆమె తెలిపారు అని టిడిపి నేతలు తెలియజేయడం జరిగింది..!

# నృత్య కళా కారులను అభినందించిన ఎం ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి



కావలి( పలనాడు జ్యోతి) మార్చి 11 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బిలకూట క్షేత్రం కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత శిష్యులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రదర్శించిన శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శన అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను ఎం ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి అభినందించారు .కళలను మరింత ముందుకు తీసుకోని వెళ్ళి కావలికి మరింత పేరు తీసుకురావాలని నాట్య గురువు గంగపట్నం లిఖితకు తెలిపారు. శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ఎంతో అధ్భుతంగా ఉందని తెలిపారు.అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తమకు ఈ చక్కని అవకాశాన్ని కల్పించిన కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి కి,గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి - శ్రీదేవి దంపతుల కు, ఆలయ ఈవో అరవ రాధాక్రిష్ణ కి, ఎర్ర మాల్యాద్రి కి అలాగే నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలను డొనేట్ చేసిన శివ ప్రసాద్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి శివప్రసాద్ - జయంతి దంపతుల కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

# డిగ్రి కాలేజిలో 54 వార్షికోత్సవ వేడుకలు




గణపవరం :పలనాడు జ్యోతి: గణపవరం డిగ్రీ కాలేజీ లో మంగళవారం 54 వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలేజీలో మొదటి రెండవ సంత్సరం మూడవ సంవత్సరం చదివి పాసై బయటకు వెళ్ళుతున్నసందర్బంలో వారికి వీడ్కోలు వేడుకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ ప్రిన్సిపల్ పి నిర్మలా కుమారి మాట్లాడుతూ.. 2024 25 లో విద్యార్థులు సాధించిన ప్రగతిని వివరించారు. మీముందు ఉజ్వల బవిష్యత్ ఉందని దానీని సాకారం చేసుకొని జీవితంలో అబివృద్ది చెందాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా జీవించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పిమదురాజు లెక్చరర్లు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవంలో క్రిడా పోటీలలో గెలుపోందిన వారికి సర్టిఫికెట్లు బహుమతులు అందచేశారు.

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.12.03.2025

## టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమావేశం



శేరిలింగంపల్లి (మార్చ్ 10)పల్నాడు జ్యోతి చందానగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సోమవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, చెరువుల సుందరికరణలో భాగంగా పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువు ల సుందరికరణ లో భాగంగా న్యాయ చిక్కులు ఏర్పడటంవలన కోర్ట్ పరిధిలో ఉండటం వలన సుందరికరణ పనులకు ఆటంకం ఏర్పడినది అని, పనులలో జాప్యం నెలకొంది అని, త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. కైదమ్మ కుంట చెరువు సుందరికరణకు తోడ్పాటును అందించాలని అన్నారు. అదేవిధంగా రోడ్లు, లింక్ రోడ్లకు ,రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ,అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసిపి నాగిరెడ్డి, టిపిఎస్ రాకేష్, సర్వేయర్ జగదీశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నవభారత్ కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (మార్చ్ 10)పల్నాడు జ్యోతి మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవ భారత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ నవ భారత్ నగర్ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అదేవిధంగా నవ భారత్ నగర్ కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని అసంపూర్తిగా మిగిలిపోయిన యుజిడి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. దీంతో సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కాలనీ లో పర్యటిస్తానని, నవ భారత్ నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను,యుజిడి , పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , నవ భారత్ నగర్ కాలనీ వాసులు సాదిక్, కలిల్ , గిరీష్ తేజ్ రెడ్డి, ఎండి సలీం, ఆఫ్రోజ్, ఉమాదేవి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరగవరంలో యానం మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్ 7 మద్యం సీసాలు స్వాధీనం




పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: తణుకు: మార్చి 11: ఇరగవరం మండలం ఇరగవరం గ్రామంలో యానం కు చెందిన మద్యం విక్రయిస్తున్న పత్తి వాడ కరుణాకర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతము లోని యానం కు చెందిన 6 టిన్ బీర్లు మరియు 1 మద్యం బాటిల్ ను స్వాదీనం చేసుకోవడం జరిగింది. ఈ విధంగా ఇతర రాష్ట్ర ములకు చెందిన అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. ఇతర రాష్ట్ర ములకు చెందిన మద్యం నిల్వలకు సంబంధించి మరియు అమ్మకాలకు సంబంధి సమాచారం ఉంటే 9440902436 నెంబర్ కు సమాచారం తెలుపగలరు. సమాచారం తెలిపిన వారి వివరాలు అత్యంత గోప్యం ఉంచబడునని తెలిపారు.

## వైయస్సార్సీపి ఆధ్వర్యంలో యువత పోరు

నెల్లూరు (పలనాడు జ్యోతి ) మార్చి 11 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా, 12.03.2025 బుధవారం రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు నెల్లూరు లోని వి ఆర్ సి సెంటర్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు జరుగు యువత పోరు కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం నుండి విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు,నిరుద్యోగులు,యువత మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు

## పెన్సిలిన్ సృష్టికర్త అలెగ్జాండర్



తెనాలి( పల్నాడు జ్యోతి) మార్చ్ 11, పెన్సిలిన్ సృష్టికర్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ( ఆర్) కొల్లిపర నందు నివాళులు అర్పించి, పిల్లలకు పెన్సిలిన్ మందు ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, జి సల్మాన్ రాజు ప్రధానోపాధ్యాయుడు, పి మృత్యుం జయరావు. సి ఆర్ పి, పి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు మృత్యుంజయరావు మాట్లాడుతూ, వైద్య రంగంలో పెన్సిలిన్ ఆవిష్కరణలో విప్లవాత్మక మార్పులు సంభవించాయిని, ఎంతో ఉపయోగకరమని చెప్పారు. కార్యక్రమం తర్వాత పిల్లలకు స్వీట్లు బిస్కెట్లు పండ్లు పంపిణీ చేశారు.

## గచ్చిబౌలి డివిజన్ టిఎన్జీఓస్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి (మార్చ్ 11)పల్నాడు జ్యోతి టీఎన్జీవోస్ కాలనీ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి టీఎన్జీవోస్ కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేందర్ రెడ్డి,డి.ఈ విసాలాక్షి, జి. హెచ్. ఎం. సి అధికారులు,డివిజన్ నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ మండలి చైర్మన్ మర్యాదపూర్వకంగా భేటీ



కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 11 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు ని అసెంబ్లీలోని వారి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన బీద రవిచంద్రను అభినందించిన మండలి చైర్మన్చైర్మన్ ని కలిసిన వారిలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు

## లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



తెనాలి( పల్నాడు జ్యోతి) మార్చి11, తెనాలి పట్టణం గంగానంపేట వంతెన వద్ద మంగళవారం ఉదయ0 రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో కందుల రాజేష్ తీవ్రంగా గాయపడ్డాడు. పాలిష్ వర్క్ చేసే అతను, ఉదయం బైకుపై నందులపేట పనికి వెళుతుండగా గంగానమ్మపేట వంతెన వద్ద ఎదురుగా వెళుతున్న లారీ షడను బ్రేక్ వేయటంతో వెనకనుంచి ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు బాధితుడిని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## మూడు రోజుల్లో తరావీహ విజయవంతం

కర్నూలు.పలనాడు జ్యోతి: హజ్రత్ లతీఫ్ లౌబాలి (రహ్మత్ ఉల్లాహి అలైహి) దర్గా, మస్జిద్‌లో మార్చి 7 నుండి ప్రారంభమైన మూడు రోజుల తరావీహ ప్రార్థనలు, సయ్యద్ షా అబ్దుల్ లతీఫ్ లౌబాలి అలియాస్ హుస్సయినీ పీర్ సాహెబ్ పర్యవేక్షణలో, మార్చి 10, 2025న విజయవంతంగా ముగిశాయి.

2 పేజీ తరువాయి

## కర్ణాటక అసెంబ్లీలో సంచలనం రేపుతున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

తెలంగాణలో గ్యారెంటీలు అమలు చేసే ప్రక్రియను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, దానిని ఒక ఒప్పందంగా చూపుతున్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మాత్రం వాస్తవికతను మరింత స్పష్టంగా ప్రస్తావించవలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతోంది.

ప్రభుత్వ పథకాలు: దూరప్రయాణం

ప్రభుత్వం రూపొందించిన పథకాలు అనేకమందికి ప్రయోజనం ఇవ్వగలవు. అయితే, ఈ పథకాలు అమలుచేస్తున్నప్పుడు వాటి వ్యయాన్ని కూడా సమర్థంగా చూసుకోవడం అవసరం. సొంత పార్టీ కార్యకర్తల కోసం వ్యవహరించడం, అక్కడే ప్రభుత్వం సమస్యలకు ఎదురైనా, ప్రజలకు మాత్రం ప్రయోజనాలను అందించడానికి సంకల్పం చూపి ఆత్మపరిశీలన చేయవచ్చు.

సంక్షేమ పథకాలకు ఎక్కడ ఖర్చు?

ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం 5 గ్యారెంటీల అమలుకు దాదాపు రూ. 50 కోట్లు ఖర్చు చేస్తుందని నివేదించబడింది. ఈ మొత్తాన్ని ఎందుకు ఖర్చు చేస్తుందో, నిజంగా ప్రజలకు అది అవసరమైనది కాదు అంటే ఆందోళనలు తప్పవు.

సరైన చర్యలు అవసరం

ఇలాంటి సంఘటనలు, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ప్రజల ముందే ముసుగుగా మారినట్లు కనిపిస్తాయి. గ్యారెంటీల వంటి సంక్షేమ పథకాలు తమ స్వంత ప్రయోజనాలకు ఉపయోగపడటం లేదా ప్రజల సంక్షేమానికి మార్గం చూపడం అనేది తప్పనిసరిగా గుర్తించాల్సిన అంశం.

## ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు... ఎమ్మార్పీఎస్




పల్నాడుజ్యోతి :(భద్రాచలం) త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేశాకే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అంబేద్కర్ సెంటర్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు బొక్క వినేష్ మాదిగ అధ్యక్షతన నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వేల్పుల సూర్య వాణి మాదిగ జిల్లా అధ్యక్షురాలు తెల్లం సమ్మక్క ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో మాదిగల మాదిగ ఉప కులాల సామాజిక కుల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటాలు చేయుడం జరుగుతుందనిఅందులో భాగమే ఎస్సీ వర్గీకరణ పోరాటమని అన్నారు ఆగస్టు1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి పూర్తి స్థాయిలో అమలు పరచాలని డిమాండ్ చేశారు లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ,మాదిగ ఉపకులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల మాదిగ మాదిగ ఉప కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు మాలలకు తలొగ్గి సుప్రీంకోర్టు తీర్పును నీరు కార్చడం వల్ల మాదిగలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు కమిటీల, కమిషన్ల పేర్లతో వర్గీకరణ బిల్లును కాలయాపన చేయడం సరి కాదని అన్నారునిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పు కట్టుబడి ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి నేడు ఆచరణలోఅమలు చేయకపోవడం విడ్డూరమనిఅన్నారురాష్ట్రంలో జరగబోయేఉద్యోగనియామకాలను ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేసిన తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 అదేవిధంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తదితర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు 12వ తేదీన బుధవారం నుండి ప్రారంభమయ్యే తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అసెంబ్లీ సమావేశాలుజరుగుతున్న సమయంలోనే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెడతామని హెచ్చరించారుఈ దీక్షను 1వ రోజు ఆవులూరు సత్యనారాయణ మాదిగ స్థానిక భద్రాచలం అడ్వకేట్ నిమ్మరసంఇచ్చివిరమించినారు ఈ కార్యక్రమంఎమ్మార్పీఎస్ మహిళా మండలా అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ మహిళా మండలా ఉపాధ్యక్షురాలు తిప్పనపల్లి సమాత మాదిగ మిట్టపెల్లి నరేందర్ మాదిగ సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు మాదిగ కనుకు శ్రీనివాస్ మాదిగ తోకల దుర్గప్రసద్ మాదిగ బొక్కా పున్నయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్య అభివృద్ధి శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అమరావతి పల నాడు జ్యోతి నేటి బాలలే రేపటి దేశ అభివృద్ధి సాధకులు, పాఠశాల విద్య బాగుంటేనే ఉన్నతమైన విలువలతో సమాజం బాగుంటుందన్న ఎమ్మెల్యే. పాఠశాల విద్య అభివృద్ధికి బడ్జెట్ లో 31 వేల కోట్ల రూపాయలను కేటాయించడం అభినందనీయమన్న ఎమ్మెల్యే నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్న ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో మంత్రి లోకేష్ గారు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నారన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి నంబర్ 117 పై అధ్యయనం చేసిన మంత్రి లోకేష్ గారు అందరికీ వివరణ ఇవ్వడం జరిగిందన్న ఎమ్మెల్యేలి గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల మిషనరీ స్కూల్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదన్న ఎమ్మెల్యే మిషనరీ పాఠశాలలకు పూర్వ వైభవం తెచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యేలిమాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు తెచ్చిన రెసిడెన్షియల్ స్కూల్లో చదివిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్న ఎమ్మెల్యే. లిల 1990కి ముందు ఇంజినీరింగ్ చదువుకోవాలంటే చెన్నై,మహారాష్ట్ర,బెంగుళూరు వెళ్లి చదువుకునే పరిస్థితి ఉందని చంద్రబాబు గారు చొరవ తీసుకుని రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం వల్ల ఇక్కడ ఎంతో మంది ఇంజినీరింగ్ చదువుకుని విదేశాల్లో ఉన్నారన్న ఎమ్మెల్యే పెదకూరపాడు నియోజకవర్గం అమరావతిలో మాజీ న్యాయ మూర్తి ఎన్వి రమణ గారు చదివిన ఆర్ వి వి ఎన్ కళాశాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరంఉందన్నఎమ్మెల్యేలిఅమరావతి మండలం అత్తలూరులో వెయ్యి మంది విద్యార్థులు చదువుకునే పాఠశాలను కూడా అభివృద్ధి చేసిపూర్వవైభవంతీసుకు రావాలన్న ఎమ్మెల్యేనియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఇస్తామని దానిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్న ఎమ్మెల్యే. అచ్చంపేట మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాం .వంద మందికి పై గా విద్యార్థులకు సరిపడా ఉన్నా పాఠశాలలు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని పునరుద్ధరించాలని కోరిన ఎమ్మెల్యేలి

## కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవ.



అమలాపురం/రాజోలు స్టేట్ రిపోర్ట్, మార్చి 11: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలం శివకోటి, కడలి గ్రామాల శివాలయాల్లో జరిగిన కళ్యాణ ఉత్సవాలలో రాజోలు నియోజకవర్గ శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామివార్లకు పట్టు వస్త్రాలు, పూల దండలు సమర్పించారు. ఆచార్యులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికి, వేదాశిర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫేడ్ డైరక్టర్ జి నరసింహరావు, టి సి జి శ్రీనివాసు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# హిందువులపై అక్రమంగా పెట్టిన కేసులు ఉపసంహరించాలి






రాజమహేంద్రవరం, పలనాడు జ్యోతి:అన్నమయ్య జిల్లా రాయచోటి సంఘటనలో స్థానిక ఎస్ ఐ తప్పుడు కేసులు బనాయించడం తగదని విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ పేర్కొంది. ఎస్ ఐ సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడం దారుణమని పేర్కొంది. బాధిత హిందువులపై హిందూ సంస్థలపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించు కోవాలని, తప్పుడు కేసులు పెట్టిన ఎస్ ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని, ఉత్సవంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణం చర్యలు తీసుకోవాలని కోరింది. ఈమేరకు సోమవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి,ని, ఉపముఖ్యమంత్రిని ఉద్దేశించిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు . తొలుత స్థానిక కోటిపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి కలెక్టరు కార్యాలయానికి చేరుకున్నారు. రాధామనోహర్ దాస్ స్వామిజి , విశ్వహిందూ పరిషత్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సత్తి గోవిందరెడ్డి, కార్యవర్గ సభ్యులు గనిరాజు, అనంత్, గీత, వెంకట్ , ప్రదీప్, వర్మ, విశ్వహిందూ పరిషత్ కొవ్వూరు జిల్లా కార్యదర్శి గంగాధరం, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ విభాగ్ సహకార్యవాహ కామవరపు మోహన్ కృష్ణ, విభాగ్ కార్యకారిణి సభ్యులు వాడ్రేవు మాణిక్యాలరావు, సమరతసేవ ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ కర్రి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. దాదాపు 300 మంది హాజరయ్యారు. రాయచోటిలో మార్చి 4వ తేదీన జరిగిన వీరభద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవం సందర్భంగా భక్తులు ఊరేగింపు చేస్తుండగా ముస్లింలు హిందువులపై దాడి చేశారని, ఈ దాడిని అదుపుచేయడంలో పోలీసులు విఫలమవడమే కాకుండా, పక్షపాతధోరణితో హిందువులపైనే అమానుషంగా లాఠీ చార్జీ చేసి వారిని తీవ్రంగా గాయపరిచి , అక్రమ కేసులు బనాయించారని విహెచ్ పి నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. అయితే రాయచోటిలో ఊరేగింపు అన్ని అనుమతులు తీసుకొని ఉత్సవాన్ని నిర్వహించుకుంటుంటే ఆ ఉత్సవానికి ఆటంకాలు కలగకుండా చూడవలసిన బాధ్యత పోలీసులదని వారు గుర్తుచేశారు. ప్రశాంతంగా ఉత్సవాన్ని తాము నిర్వహించుకునే హిందువులపై, ఉత్సవం పై దాడి చేసినవాళ్లను వదిలేసి, తిరిగి హిందువులపై, హిందూ సంస్థలపై కేసు పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. స్త్రీలను, వృద్ధులను, భక్తులను నిందాపూర్వకంగా మాట్లాడడమే కాకుండా, వారిపై విచక్షణ కోల్పోయి లాఠీ చార్జీ చేసి తీవ్రంగా కొట్టారని వారు వాపోయారు. ఒక పథకం ప్రకారం హిందువులపై దాడి చేసి తిరిగి హిందువులను, హిందూ సంస్థలను కేసుల్లో ఇరికించే కుట్ర చేయడం చూస్తుంటే, ఒక వర్గాన్ని సంతృప్తి పరచడం కోసం చేసిన పక్షపాత చర్యగా ఉందని వారు ఆరోపించారు. హిందువుల ఉత్సవాలు ఊరేగింపుల సందర్భంగా ముస్లింలు దాడులు చేస్తారనే భయంతో హిందువుల ఉత్సవాలపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఆంక్షలు పెంచడాన్ని వారు నిరసించారు. తక్షణమే ఎస్ ఐ ని సస్పెండ్ చేయాలని, హిందువులపై, హిందూ సంస్థపై పెట్టిన కేసులు ఉపసంహరించి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేసారు.

# ధ్వజమెత్తిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్




రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి:20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామన్న కూటమి ప్రభుత్వంపూర్తిగా విస్మరించిందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. ఈ పథకా అమలకు 1300 కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బడ్జెట్ లో కేటాయించలేదని చెప్పారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆధ్వర్యంలో పోరాటం జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని భరత్ చెప్పారు. ఈ నెల 12న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టాలని, ఈ ఆందోళనలో యువతను, విద్యార్థులను భాగస్వామ్యంగా చేసేందుకు వారు పిలుపునిచ్చారు. భరత్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో యువతకు మొండి చేయి చూపింది. 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయాయో? దావోస్‌లో ఒక్క ఎంఓయూ కూడా ఎందుకు సంతకం చేయలేకపోయారు?" అని ప్రశ్నించారు. "సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిపాలన అనుభవం ఉన్నట్లుగా చెప్పే చంద్రబాబు రాజనీతి ఏమైపోయిందని?" అని ఆయన అన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చిన తరువాత కూడా అమలు పరచగా లేకపోవడం దారుణమని, ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సబబు అన్న విషయం పై కూడా భరత్ తీవ్రంగా స్పందించారు. "ఈవీఎం ఎమ్మెల్యే పారాచూట్ స్పెల్లింగ్ కూడా రాయలేకపోతున్నారే!" అని ఆయన ఎగతాళి చేశారు. 15 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న కుటుంబం రాజమహేంద్రవరం లో అభివృద్ధి చేసే పనులు ఎలాంటి అభివృద్ధి చేశారో కూడా ప్రశ్నించారు. , రాజమహేంద్రవరం గౌతమి సూపర్ బజార్ స్థలానికి సంబంధించి అవినీతి ఆరోపణలపై ఆయన స్పందిస్తూ, "మీరు అధికారంలో ఉన్నప్పుడు ఈ ఆరోపణలను నిరూపించండి" అని సవాల్ చేశారు. ఈవిధంగా అక్రమ పనులపై విచారణ జరపకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడం ప్రజలను తప్పుత్రోవ పట్టించడమేనని అన్నారు. పారాచూట్ స్పెల్లింగ్ కూడా రాయలేని ఈవీఎం ఎమ్మెల్యే స్థలం నుండి "పీఎంకే సత్రం స్థలం అనధికారిక వినియోగం"

వంటి అంశాలపై దృష్టి పెట్టి, మానవహక్కుల పరిరక్షణను సమర్థించే పోరాటం చేస్తామని భరత్ ప్రకటించారు. గోదావరిని గుల్ల చేస్తున్న అనుచరులపై కఠినంగా స్పందిస్తూ, "గోదావరిలో 80 అడుగుల లోతు తవ్వకాలు చేయడం, రిగ్గింగ్ విధానం ఇలా సాగించడం ప్రజలకు ప్రమాదకరం. స్కాం వెనకాల ఉన్న వారిని త్వరలో బయటపెడతాము" అని భరత్ హెచ్చరించారు.

# ఏలేరు ప్రాజెక్టు నిర్వాసితులకు భూమి పట్టాలు ఇవ్వాలి

## భూమి పట్టాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించిన ఏలేరు నిర్వాసిత గిరిజనులు






రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: ఏలేరు ప్రాజెక్టు నిర్వాసితులకు భూమి పట్టాలు ఇవ్వాలని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏలేరు ప్రాజెక్టు నిర్వాసిత గిరిజనులు ఆందోళన నిర్వహించారు. సిపిఐ ( ఎంఎల్ ) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏనుగుపాటి అర్జున్ రావు, సిపిఐ ( ఎంఎల్ ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, కామరాజుపేట పంచాయితీ, భూపతిపాలెం, పరిధిలో పోడు భూమిని గత 30 సంవత్సరాలు కాలంగా గిరిజనులు సాగు చేసుకుంటున్నారని వివరించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని కోరారు. ఏలేరు నిర్వాసితులు అయిన గిరిజనులు గోకవరం మండలం, మల్లవరం పంచాయితీ, కలిజోడపేట ఎస్.సి, ఎస్.టి లు మరియు జగ్గంపేట మండలం, గోవిందపురం ఎస్.టి కొండదొర కూలానికి చెందిన నిరుపేదలమని తెలిపారు. గోకవరం మండలం, భూపతిపాలెం రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి భూమిని గత 30 సంవత్సరాలగా తుప్పలు, మొదులు తీసివేసి య.0.50ట్లు చొప్పున 2 గ్రామాలలో ఉన్న ఎస్.సి, ఎస్.టి లు కలిపి 200 మంది సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నామని వివరించారు. .32, 36, 39/1, 40/1, 43/2, 52, 41, 42, 44, 45, 53/1, 60, 71, 5, 29, 48, 7, 62/3లలో మా సాగు ఉన్న భూమికి గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికారులకు హక్కులు కల్పించమని విన్నవించుకున్న సర్వే చేసి మాకు ఎటువంటి హక్కులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలేరు నిర్వాశితుల పై ప్రభుత్వ అధికారులు గాని, రాజకీయ నాయకులు గానీ, శ్రద్ధ లేకపోవడం వలన తమకు ఎటువంటి అధారాలు కల్పించ లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పధకాలు రైతు భరోసాగానీ, ఇతర సంక్షేమ పథకాలు ఏమి అందడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు తమ సాంగులో ఉన్న భూమికి హక్కులు కల్పించి తమకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించలని డిమాండ్ చేశారు. సాగుచేస్తున్న భూములను అధికారులు, రాజకీయ నాయకులు తమను సాగు భూములు ఖాళీ చేయించాలని చూస్తున్నారని తెలిపారు . నిరుపేద గిరిజనులు సాగు చూస్తున్న భూములకు హక్కులు కల్పించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలు కాలంగా రాజకీయ నాయకులు గిరిజనులకు భూమి పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో నాగులపల్లి అచ్చారావు, లిబరేషన్ జిల్లా నాయకులు జగ్గంపూడి రాజు, వీరభద్ర లోవరాజు, కాసరపు రాజేష్, లివరెస్ట్ నాయకులు గుర్రం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో? మరమ్మత్తులు?







రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి:, రోడ్ల నిర్మాణంలో అవినీతి! అధికారుల నిమ్మకు నీరెత్తినట్టు వైఖరి! రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని నామవరంలో పిట్టల్ చెరువు వద్ద లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రోడ్డు నిర్మాణంలో తీవ్ర అవినీతి చోటుచేసుకుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అగ్రిగోల్డ్ రోడ్డుగా పిలువబడే ఈ రహదారిని కాంట్రాక్టర్ అప్పారావు నాణ్యత లేకుండా నిర్మించారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ల ఈ రోడ్డు వేసి రెండు నెలలు కూడా గడవకముందే మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిని బట్టి నిర్మాణంలో ఎంత నాణ్యత లోపించిందో అర్థం చేసుకోవచ్చు. కాంట్రాక్టర్ అప్పారావు మరో రెండు కాంట్రాక్టులు కూడా చేపట్టారు. పోలీస్ క్వార్టర్స్ వెనుక వైపు నుండి శ్రీరాంపూర్ వెళ్లే రహదారిపై, గోకవరం నుండి జగ్గంపేట వెళ్లే రహదారిపై కూడా నాణ్యత లేని రోడ్లు వేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. క్వాలిటీ కంట్రోల్ చూడాల్సిన అధికారులు చేతులు ముడుచుకుని కూర్చున్నారని, కాంట్రాక్టర్ నుండి లంచాలు తీసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బిల్లులు ఇవ్వాల్సి రావడంతో రీసైక్లింగ్ చేసే ఆయిల్‌తో, పాడైపోయిన టైర్లు కాల్చి బూడిద చేసి మిక్సింగ్ చేసి రోడ్డు వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో, సంవత్సరాల తరబడి మన్నికగా ఉండాల్సిన బీటీ రోడ్డు నెలల వ్యవధిలోనే దెబ్బతింటోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, నాణ్యత లేని రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నాణ్యత లేని రోడ్డు నిర్మాణం. అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు. వాహనదారుల ఆవేదన. తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

# బాలికలు సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకోవాలి

## సావిత్రిబాయి పూలే 128వ సంస్మరణ



రాజమహేంద్రవరం: .పలనాడు జ్యోతి: సీతంపేట బీసీ బాలికల వసతి గృహంలో పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నయనాల కృష్ణారావు అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 128వ సంస్మరణ జరిగింది. ఎం కే కే ఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ పితాని కోమల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ 18 వ శతాబ్దంలో మహిళలకు ఏ హక్కులు లేని కాలంలో సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే తో కలిసి 1848లో పూణే లోని బుధవారంపేట లో మహిళల కోసం ఒక స్కూల్ ని స్థాపించి అదే స్కూల్లో టీచరుగా పనిచేసి దేశంలో తొలి మహిళా టీచర్ అయ్యారని పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున స్మరించుకోవలిసిన తొలి భారతీయ మహిళ అని కొనియాడారు. సావిత్రి బాయి పూలే ను బాలికలు ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాణి శకుంతల, రాజ్యంగ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ మేకల లక్ష్మీపతిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజు కు రెండోసారి ఎమ్మెల్సీ అవకాశం పట్ల ఎస్సీ మోర్చా హర్షం



రాజమహేంద్రవరం:జిల్లా పలనాడు జ్యోతి:, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్డీఏ కూటమి నుండి బీజేపీజాతీయ కార్యవర్గసభ్యుడు,బీజేపీ రాష్ట్రపూర్వాధ్యక్షులుసోము వీర్రాజు పేరును రెండవసారి ఎంపిక చేసినందుకు బీజేపీ జిల్లా ఎస్సి మోర్చా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా నాయకుడు దున్న సుమన్ బాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి బీజేపీ లో మాత్రమే సరైన గుర్తింపు వస్తుందనే దానికి ఇదే నిదర్శమని అన్నారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పని చేస్తున్న సోముకు మరోసారి ఎమ్మెల్సీ పదవి రావడంతో పార్టీ శ్రేణులు సంతోషంగా ఉన్నాయనిపేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి ఇంకా సోము వీర్రాజు తనవంతు సహకారం అందిస్తారు నే ఆశాభావం వ్యక్తం చేశారు.సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ అవకాశం మరోసారి వచ్చినందుకు ఎస్సీ మోర్చా నాయకులు పల్లి ధర్మేష్ ప్రసాద్ కుమార్, బొంతు నిరంజన్ కూడా హర్షంవ్యక్తం చేశారు.

# మిరియం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



కనిగిరి:నియోజకవర్గం పలనాడు జ్యోతి: కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతి పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు మిరియం సుబ్బరాయుడు శ్రీమతి వైదేహి దంపతుల కుమారుడు చిరంజీవి వెంకటేష్, కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామ వాస్తవ్యులు చెరుకూరి చెన్నకేశవులు శ్రీమతి లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చరిత ల వివాహ వేడుకలు శనివారం రాత్రి గుంటూరు పట్టణంలోని కొమ్మినేని గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, మిరియం, గురువయ్య, నాగినేని రమేష్ బాబు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, మిరియం వారి కుటుంబ సభ్యులు, చావ వారి కుటుంబ సభ్యులు, చెరుకూరి వారి కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదివాసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు - ఎమ్మెల్యే చిర్రి



ఏలూరు జిల్లా పలనాడు జ్యోతి: ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని/ ఐటీడీఏ కన్నపురం ఐటీడీఏ నందు జేఏసీ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఏలూరు జిల్లా వైస్ చైర్మన్ మోడియం శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఆదివాసీ నాయకులు పిఓ రాములు నాయక్ కు ఐటీడీఏ పరిధిలో జరుగుతున్న, ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని ముఖ్యంగా రెండు డిమాండ్స్ తో ఐటీడీఏ నీ ముట్టడించడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలవరం శాసనసభ్యులు ఐటీడీఏ కు వచ్చి వారి డిమాండ్స్ శ్రద్ధతో విని , రెండు రోజుల్లో మీ డిమాండ్స్ కు పరిష్కారం దొరుకుతుంది, ఆదివాసులకు అన్యాయం జరిగితే మొట్ట మొదట స్పందించే ఆదివాసీ బిడ్డనునేను, మీరు ఇచ్చిన కంప్లైంట్స్ పిఓ తో మాట్లాడం. తప్పకుండా చర్యలు తీసుకుంటాం..అలాగే ఐటీడీఏ అభివృద్ధి చేద్దాం... అని సెలవిచ్చారు.

పలనాడు జ్యోతి
RNI No. APTEL/2023/86199
తెలుగు దినపత్రిక
బుధవారం.12.03.2025

# సంపాదకీయం

## విద్యార్థి ఎన్నికలు.. ప్రగతికి బాటలు

చదువుకుంటూనే సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకుంటూ అసాంఘిక శక్తులపై పోరాటం చేసేవాడు విద్యార్థి. అతని నిస్వార్థపు ఆలోచనలు, చర్యలు దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదం చేస్తాయి. ఇలా యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘ నేతలుగా ఎదిగిన అనేక మంది దేశానికి ప్రధానులు, రాష్ట్రపతులు, ఆయా రాష్ట్రాలకు సీఎంలుగా ప్రజలకు సేవ చేశారు. ప్రస్తుతం సెంట్రల్ వర్సిటీలు, కొన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో తప్పితే.. ప్రభుత్వాలు విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదు. దీంతో సమాజానికి, దేశానికి నిస్వార్థంగా పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు.

విద్యార్థి సంఘ ఎన్నికల జరిగిన కాలంలో విద్యార్థులందరూ సామాజిక స్పృహతో చైతన్యంగా ఉండేవారు. నాణ్యమైన విద్యాబోధన డిమాండ్ చేయడంతో పాటు కాలేజీ, హాస్టల్ ఫీజులు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటం చేసేవారు. విద్య ప్రైవేటీకరణకు, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిచేవి. ప్రశ్నించే తత్వం ప్రతి విద్యార్థిలో ఉండటంతో విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. అటు సామాజిక ఉద్యమాల్లోనూ విద్యార్థులు కీలక పాత్ర పోషించేవారు.

ప్రస్తుతం చాలా మంది రాజకీయ నాయకులు ప్రజల కంటే వారి స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ కుల, మత, ప్రాంతీయ భావాలను రెచ్చగొడుతున్నారు. పదవుల్లో ఉండగానే వారసులను రాజకీయరంగ ప్రవేశం చేయించి, భవిష్యత్తు తరాలపై వారిని బలవంతంగా రుద్దుతున్నారు. ఈ పోకడలను మనం ప్రోత్సహించినా, కొనసాగించినా ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలాకాలం పాటు సాధారణ ఎన్నికలతో సమాంతరంగా విద్యార్థి సంఘం ఎన్నికలు కూడా నిర్వహించేవారు. తద్వారా విద్యార్థి సంఘాల నుంచి గొప్ప నాయకులు వచ్చేవారు. 1980%-%1985 మధ్యకాలంలో వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో జరిగిన కొన్ని హింసాత్మక సంఘటనల వల్ల విద్యార్థి సంఘ ఎన్నికలను ప్రభుత్వాలు రద్దు చేశాయి. తరువాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం మాజీ ఎన్నికల అధికారి జె.ఎం. లింగ్డో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. 2006 సెప్టెంబర్‌లో ఆ కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూనివర్సిటీలకు, కాలేజీలకు సుప్రీం కోర్టు సూచించింది. దీంతో కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లోని వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

విద్యలో ప్రైవేటీకరణ, ఫీజుల దోపిడీ, ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటు, నిరుద్యోగం, కులం, మతం, ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం ఇలా విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగుతున్నా విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు కనీసం వారి హక్కుల కోసం గళం ఎత్తలేని అచేతన స్థితిలో ఉంటున్నారు. ప్రశ్నించే తత్వం తగ్గిపోతోంది. విద్యార్థి సంఘం ఎన్నికల అంశం తెరమీదకు వచ్చినప్పుడల్లా పాలకవర్గాలు, ఆయా యూనివర్సిటీల యాజమాన్యాలు శాంతిభద్రతల అంశాన్ని సాకుగా చూపుతున్నాయి. శాంతిభద్రతలే సమస్యైతే సాధారణ ఎన్నికలు ఎలా నిర్వహిస్తున్నారు? ఇప్పటికైనా విశ్వవిద్యాలయాలు, కాలేజీలలో విద్యార్థి ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యానికి అవసరమైన ప్రజానాయకులను, సామాజికవేత్తలను దేశానికి అందించవలసిన ఆవశ్యకత ఉన్నది.

## జగన్మోహన్ రెడ్డి ఏ మొహం పెట్టుకొని "యువత పోరుకు" పిలుపునిచ్చావ్



విడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 11 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామంలో రాష్ట్ర ఐటీడీపి కార్యదర్శి సత్యవోలు సత్యంరెడ్డి మాట్లాడుతూ అయ్యా జగన్ మోహన్ రెడ్డి మీరు అధికారంలో ఉన్నప్పుడు యువతకు ఏ ఒక్క రోజైనా ఏ ఒక్క ఉద్యోగమైనా కల్పించారా నేడు మీకు ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్క కుండ చేసి కేవలం 11 సీట్లకే పరిమితం చేస్తే సిగ్గు హేగ్గు లేకుండా యువతను తప్పుదోవ పట్టించడానికి తిరిగి ప్రయత్నించడం తగునా అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సంవత్సరానికి 2 లక్షల 70 వేల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగులకు మొండి చేయి చూపించింది మీరు కాదా మీరు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో ఏ ఒక్కసారైనా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేశారా లేదే.. కనీసం ఒక్క సంవత్సరమైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేసావా... పోతూ పోతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెట్టి వెళ్ళింది నిజం కాదా. 4271 కోట్ల రూపాయలు వసతి దీవెన బకాయిలు చెల్లించకుండా మోసం చేసింది మీరు కాదా 2014 - 19 మధ్య అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 16 లక్షల మందికి ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తే. 2019లో మీరు అధికారంలోకి వచ్చి కేవలం 9 లక్షల మందికి ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించి మిగిలిన 7 లక్షల మందికి మొండి చేయి చూపించింది మీరు కాదా 2014 -19 మధ్యకాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి కల్పిస్తే అదే మీరు అధికారంలోకి వచ్చి దాన్ని రద్దు చేసింది నిజం కాదా నోరు తెరిస్తే నా బీసీలు నా ఎస్సీలు నా ఎస్టీలు అని మాట్లాడే నువ్వు వాళ్ళ సబ్ ప్లాంట్ నిధులను ఇతరత్రా వాటికి దారి మలించి వారికి ద్రోహం చేసింది నిజం కాదా. 2014 -19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగ సంస్థలలో 12 లక్షల ఉద్యోగాలు కల్పించింది నిజం కాదా.. అవి మీ కంటికి కనపడలేదా. 2014 సంవత్సరంలో రాష్ట్ర మొత్తానికి 5,000 మంది ఐటీ ఉద్యోగులు మాత్రమే ఉంటే.. 2019 నాటికి అప్పటి మంత్రి నారా లోకేష్ గారి చొరవతో 35 వేల మందికి పెంచడం జరిగింది. 2019లో ఒక్క ఛాన్స్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన నువ్వు అప్పులు తప్ప రాష్ట్రానికి ఆదాయ వనరులు ఒక్క శాతమైన సమకూర్చావా.. లేదే.. అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్రంలో ఎక్కడ చూసినా నువ్వు నీ మంత్రివర్గం ,,నీ ఎమ్మెల్యేలు నీ అనుచరులు రాష్ట్ర సంపదను దోచుకోవడం దాచుకోవడం తప్ప ఎక్కడైనా అభివృద్ధి చేశారా లేదే. మీరు చేసిన నిరంకుషత్వ పాలనను చూసి రాష్ట్ర ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసి ప్రతిపక్ష హోదాను సైతం దూరం చేస్తే గాని మీకు సిగ్గు రాలేదా... ఈరోజు మీరు ఏ మొహం పెట్టుకొని యువత పోరు అనే కార్యక్రమం ద్వారా రోడ్లపైకి వస్తున్నారు.. మీరు చెప్పే కల్లిబొల్లి మాటలు వినడానికి యువత ప్రజల సిద్ధంగా లేరు. మీకు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారు.

# మనసులో మాట

## ఆమె మాట... ఇప్పుడక్కడ రాచబాట!



అనేకానేక ఉద్రిక్తతలను తట్టుకొని ఆ పనిని ఆమె సమర్థంగా పూర్తి చేశారు. ఆరు గంటల టాస్క్ అద్వితీయంగా ముగిసింది. అందరి మన్ననలనూ అందుకుంది.

అనేకానేక ఉద్రిక్తతలను తట్టుకొని ఆ పనిని ఆమె సమర్థంగా పూర్తి చేశారు. ఆరు గంటల టాస్క్ అద్వితీయంగా ముగిసింది. అందరి మన్ననలనూ అందుకుంది. అంతేకాదు, చివరకు ఆ ప్రక్రియ యావత్ రాష్ట్రానికీ ఒక నమూనాగా, అధికార యంత్రాంగం పరిభాషలో చెప్పాలంటే 'స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్' గా మారింది. కరోనా వైరస్ విజృంభిస్తున్న సమయంలో అసోమ్ రాష్ట్రంలో ఇదంతా జరిగింది. అలా తాను చేసిన పని, రాష్ట్రానికే నమూనా అయ్యే ఘనత సాధించింది ఒక యువతి. పైపెచ్చు ఆమె మన తెలుగమ్మాయి. ఐఎఎస్ అధికారిణి జల్లి కీర్తి పేరు అలా ఇప్పుడు అసోమ్‌లో మారుమోగుతోంది. ఆ రాష్ట్రంలోని హైలకండి జిల్లా డిప్యూటీ కమిషనర్‌గా (మన దగ్గర జిల్లా కలెక్టర్‌నే అక్కడ అలా పిలుస్తారు) ఆమె పని చేస్తున్నారు. తెలంగాణలోని జనగామ జిల్లా తరిగొప్పులకు చెందిన ఆమె ఇప్పుడు కరోనాపై పోరులో అసోమ్‌లో కీలకపాత్రధారిణి.

ఆ సంగతులు, అక్కడ సాధించిన తాజా విజయం తాలూకు విశేషాలను 'నవ్య'తో ఆమె ప్రత్యేకంగా పంచుకున్నారు.

"కరోనా వైరస్ కరాళ నృత్యం అసోమ్‌లోని మా జిల్లాను ఆలస్యంగా తాకింది. అయితేనేం, తొలి మరణం మా వద్దే నమోదైంది. మరణించిన వ్యక్తి మా జిల్లా వాడే. కానీ, చనిపోయింది పక్క జిల్లాలోని ఆసుపత్రిలో! అక్కడే అసలు సమస్య మొదలైంది. కరోనా వ్యాప్తిని అడ్డుకొనేందుకు చనిపోయినచోటే ఖననం చేయాలని లోకల్ అధికారులు భావించారు.

ఉద్రిక్తతల మధ్యనే...

అయితే సామాజిక వర్గాల రీత్యా అతి సున్నితమైన మా జిల్లాలో పరిస్థితి మరోలా ఉంది. ఒక సామాజిక వర్గానికి చెందినవారిని ఈ కరోనా ముసుగులో చంపేస్తున్నారన్న తప్పుడు ప్రచారం ఒకటి జరుగుతోంది. పైపెచ్చు, మృతుడు సౌదీ అరేబియాలోని రేవు పట్నమైన జెడ్డా నగరానికి వెళ్ళివచ్చిన వ్యక్తి. ఆయన బంధువులంతా క్వారంటైన్‌లో ఉన్నారు. అలాంటప్పుడు మృతదేహాన్ని కూడా చూపించకుండా వేరొక జిల్లాలో అంత్యక్రియలు జరపడం ఉద్రిక్తతను మరింత పెంచే ప్రమాదం ఉంది. ఆ సంగతి గుర్తించి, నా బాధ్యతగా రాష్ట్ర మంత్రిని ఒప్పించి మరీ, మృతదేహాన్ని మా జిల్లాకు తీసుకువచ్చాను. కరోనా బాధితుడు అర్ధరాత్రి రెండు గంటలకు మరణించాడు. అతని భార్య, కొడుకు, కూతురు, అల్లుడు కూడా క్వారంటైన్‌లో ఉన్నారు. కనీసం అతని మృతదేహాన్ని చూపించాలని కోరారు. సున్నిత మానవ భావోద్వేగాలను గుర్తించి, మృతదేహాన్ని అక్కడికి అంబులెన్స్‌లో తీసుకువచ్చాం. కానీ, మృతదేహాన్ని జిల్లాకు ఎలా తెస్తారంటూ మరో వర్గం నుంచి అప్పటికే అక్కడ హల్‌చల్ ఆరంభమైంది. ఈ ఉద్రిక్తతల మధ్యనే... కేవలం కుటుంబ సభ్యులకు మాత్రం మృతదేహాన్ని, అదీ కిటికీలో నుంచి చూపించాం. ఈలోపు అంబులెన్స్ డ్రైవర్ ఇక తనవల్ల కాదంటూ వెళ్ళిపోయాడు. ఈ లోపు మరో డ్రైవర్‌ను తెచ్చాం. కాగా, మృతదేహాన్ని ఖననం చేసేందుకు మున్సిపల్ సిబ్బంది సైతం రాము, పొమ్మన్నారు. ఎలాగైతేనేం వారిని ఒప్పించి తీసుకెళ్ళాం.

అలా ఒప్పించాం!

అక్కడే మరోచిక్కు వచ్చింది. ఖననం జరగాల్సింది - మరో సామాజిక వర్గం వారు ఎక్కువగా ఉండే గ్రామంలో! అయితే, తమ గ్రామంలో ఖననం చేయడానికి వీలు లేదు పొమ్మన్నారు అక్కడి మెజారిటీ సామాజిక వర్గ ప్రజలు. ఇదంతా అర్ధరాత్రి దాటిన తరవాతే జరిగింది. ఎలాగోలా అక్కడి వారిని ఒప్పించి, చనిపోయిన వ్యక్తికి అతని మతాచారం ప్రకారం అన్ని కార్యక్రమాలనూ ఆ రాత్రే జరిపించాం. ఉదయం ఎనిమిది గంటలు అయ్యేసరికి రాష్ట్ర యంత్రాంగానికి సమాచారం ఇచ్చాం. నిజానికి మాతో వచ్చిన మున్సిపల్ సిబ్బంది ఆ మృతదేహం ఖననానికి ముందుకు రాలేదు. అప్పటికప్పుడు వేరే వ్యక్తులతోనే ఆ పని చేయించాం. అయిన వ్రటికీ మాతో వచ్చిన మున్సిపల్ సిబ్బందిని ఇంట్లోకి రానివ్వమంటూ వారి బంధువులు అడ్డుచెప్పారు. దాంతో వారికి పరీక్షలు జరిపించి, అస్సలు ఏమీ సోకలేదని నిర్ధారించడమే కాదు బంధు మిత్రులను ఒప్పించడం శక్తికి మించిన పనైంది.

అదే స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్ అయింది! ...

కరోనాపై, కరోనా సోకినవారిపై స్థానిక ప్రజల్లో ఉన్న రకరకాల అపోహలను తొలగించడం కోసం నాకుగా నేను చేపట్టిన చర్య ఇది. ఈ విషయం తెలిసిన రాష్ట్ర ఉన్నత అధికారయంత్రాంగం మమ్మల్ని ప్రశంసించింది. ఇకపై కరోనా మృతుల అంత్యక్రియల విషయంలో అసోమ్ అంతటా ఈ ప్రక్రియను అనుసరించడం మేలు అంటూ, దీన్ని స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్(ఎస్ఒపి)గా రూపొందించింది.

# సుప్పులు - చక్కిలాలు





శ్రీకాకుళం ప్రాంతంలో చక్కిలాల్ని సుప్పులు అంటారని బూదరాజు రాధాకృష్ణ రాశారు. బహుశా చుట్టులు అనే అర్థంలో ఈ సుప్పులు ఏర్పడి ఉండొచ్చు.

చక్కిలాలు, జంతికలు జంటకవుల్లాంటివి.

"తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా/ ఓగు నేర మెంచు నొరులగాంచి /చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు" అని వేమన పద్యం ప్రసిద్ధమే! చక్కిలానికి వంపులున్నాయని జంతిక నవ్విందిట. ఒక ప్రాంతం మాండలికాన్ని ఇంకో ప్రాంతం వారు హేళన చేయటం లాంటిదే ఇది. తమ మాండలికాల్ని రచయితలు సందర్భానుసారం ప్రయోగిస్తుంటే, ఇతర ప్రాంతీయులకూ అవి తెలుస్తాయి. తద్వారా భాషా గౌరవం పెరుగుతుంది.

"చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు" - చక్కిలం అంటే, పిండి మెలిపెట్టి చేసే భక్ష్య విశేషం అని, దీన్ని సంస్కృతంలో శష్కులి అంటారని, సారెసత్తులు, జంతికలు, మణుగుబూలు ఒకటే నని అచ్చతెలుగు కోశం పేర్కొంది. ఈ శష్కులినే 'చక్కిలాల గిద్ద'లనే యంత్రంలో పెట్టి వత్తితే అవి జంతికలు. 'యంత్రిక' ప్రాకృత భాషలో 'జంతి ఆ' తెలుగు లో జంతిక అయ్యిందన్నారు పండితులు.

శ్రీనాథుడు హరవిలాసంలో "...కుడుములు లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడీ మండపప్పు" అంటూ చక్కిలాల్ని ప్రస్తావించాడు. గుండ్రంగా చేత్తో మెలితిప్పి చుడతారు కాబట్టి చక్రాలు - చక్కిలాలు సక్కిలాలు సకినాలుగా ఇవి తెలుగునాట ప్రసిద్ధి పొందాయి. సకినాల తయారీకి తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి ముద్దగా చేస్తారు. కొద్దిగా పిండిని చేతుల్లోకి తీసుకొని నేర్పుగా గుండ్రంగా చుడతారు. "అరిశలు గాజాగాయలు చంద్రకాంతలూ - జంతిక చుట్టులు - జవుటులప్పాలూ - జిల్లెడగాయలూ - వల్లంకి మడుపులూ - కల కండ బూరెలూ - కజ్జముంద్రాళ్లూ" అంటూ 1910లో శ్రీ త్యాడ పూషవాడ్వీరవ భూవల్లభ కవి 'వెంకటేశ్వర పద ప్రార్థన' గ్రంథంలో స్వామికి పెట్టే నైవేద్యాలు అనేకం ప్రస్తావిం చాడు. ఇందులో జంతిక చుట్టులతో పాటు 'వల్లంకి మడుపు'ల్ని ప్రస్తావించాడు. చేత్తో వంకీలుగా చుట్టి తయారు చేసే సకినాలే ఇవి కావచ్చు. సకినాలు చుట్టే కళలో నేర్పరులకు తెలంగాణా సమాజంలో గౌరవం ఉంది.జంతికలు వత్తే గిద్దల్ని కారాచాచ, కారాల చిట్టి, కారాసు, పూసగొట్టం, మడుగు బూల గిద్దె, మునుగుబుల్లు చిట్లు, మురుకు అచ్చు, లంక శేగుల పీట, వాంపొళ్ళు, సేవుపీట, సొండిగల అచ్చు, సొలిగ ఇలా పిలుస్తారు. ఈ పేర్లను బట్టి చక్కిలాలను కారంచుట్లు, కారప్పూస, మడుగుబూలు, మునుగుబూలు, లంకశేగులు, వాంపొళ్ళు, సొండిగలు, సేవెలు, సోలిగలు ఇలా పిలుస్తారని అర్థం అవుతోంది.

# ఆయుష్

## ప్రతిరోజూ కేవలం ఈ ఆకులు తింటే చాలు.. మీకు ఎప్పటికీ డయాబెటిస్ రాదు..



డయాబెటిస్ రోగుల సంఖ్య ప్రతిరోజూ పెరుగుతోంది. చిన్న పిల్లలు కూడా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే, మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడే ఆయుర్వేద నివారణ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

డయాబెటిస్ నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాధిగా మారింది. అనారోగ్యకరమైన జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం, అసమతుల్య ఆహారం కారణంగా చాలా మంది చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒకసారి రక్తంలో చక్కెర అదుపు తప్పితే, దానిని అదుపులో ఉంచడానికి మందులపై ఆధారపడవలసి ఉంటుంది. అయితే, సరైన ఆహారాన్ని అనుసరించడం ద్వారా, కొన్ని సహజ ఆహారాలను చేర్చడం ద్వారా చక్కెరను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అలాంటి ఒక అద్భుతమైన ఔషధ మొక్క గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

మీ రోజువారీ ఆహారంలో కరివేపాకును చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. శరీరంపై దుష్ప్రభావాలను తగ్గిస్తాయి. కరివేపాకును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెరను ఎలా నియంత్రించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

కరివేపాకు రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది..

కరివేపాకు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యం అవుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. కరివేపాకులో ఉండే ఫైటోకెమికల్స్, యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రక్తంలో చక్కెర వేగంగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇందులో ఉండే టానిన్లు, ఫ్లేవనాయిడ్లు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. కరివేపాకులోని సహజ పదార్థాలు ఇన్సులిన్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. కరివేపాకు టైప్ 2 డయాబెటిస్ రోగులకు చాలా ప్రయోజనం. గొప్ప సహజ నివారణగా ఉంటుంది.

కరివేపాకు ఎలా తీసుకోవాలి..

మీరు ప్రతి ఉదయం 5 నుండి 6 కరివేపాకులను నమలడం లేదా వాటి కషాయాలను తాగడం వల్ల, మీ రక్తంలో చక్కెర సమతుల్యంగా ఉంటుంది. మీరు డయాబెటిస్ సమస్యల నుండి దూరంగా ఉండవచ్చు. అలాగే, ప్రతి వంటకానికి చిటికెడు కరివేపాకు వేయండి. ఇది ఆహారాన్ని మరింత రుచికరంగా చేస్తుంది. అలాగే జుట్టు నుండి పాదాల వరకు ప్రతి వ్యాధిని దూరం చేస్తుంది.

## పీరియడ్స్ లేట్‌గా వస్తున్నాయా.. అసలు కారణాలు ఇవే..

కొన్నిసార్లు మహిళలకు పీరియడ్స్ సకాలంలో రాకపోవడానికి కారణం ఏమిటో ఆలోచించారా? దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు, ప్రతి స్త్రీ దీని గురించి తెలుసుకోవాల్సిన కొన్ని ముఖ్య విషయాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రతి స్త్రీకి పీరియడ్స్ రావడం కామన్. ఈ సమయంలో నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. దీనితో పాటు మానసిక స్థితిలో కూడా మార్పు వస్తుంది. పీరియడ్స్ కారణంగా మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి, వెన్నునొప్పి లాంటి శారీరక నొప్పి రావడం సహజం. కానీ కొంతమంది నొప్పి తీవ్రంగా ఉన్నప్పుడు నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. ఈ మాత్రలను నిరంతరం తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని నిపుణులు అంటున్నారు. వాటిని తినడం వల్ల అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం పెరుగుతుంది. కొన్నిసార్లు, స్త్రీలకు పీరియడ్స్ సకాలంలో రావు లేదా ఆలస్యంగా వస్తాయి. అప్పుడు చాలా మంది మహిళలు భయపడతారు. ఎందుకంటే పీరియడ్స్ మహిళల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. కొన్నిసార్లు పీరియడ్స్ సకాలంలో రాకపోవడానికి, ఆలస్యం కావడానికి కారణం ఏమిటో ఆలోచించారా? దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు. ప్రతి స్త్రీ దీని గురించి కొన్ని ముఖ్య విషయాలు తెలుసుకోవాలి.

పీరియడ్స్ ఆలస్యం కావడానికి కారణాలు

హార్మోన్ల అసమతుల్యత: హార్మోన్ల మార్పులు ఋతుచక్రానికి అంతరాయం కలిగించవచ్చు. దీనివల్ల ఋతుస్రావం ఆలస్యం అవుతుంది. పాలీసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (%ూజుూ%), థైరాయిడ్ రుగ్మతలు, హార్మోన్ల అసమతుల్యతలు క్రమరహిత రుతుక్రమానికి కారణమవుతాయి.

ఒత్తిడి, ఆందోళన: అధిక స్థాయి ఆందోళన హైపోథాలమిక్-పిట్యూటరీ-అడ్రినల్ అక్షాన్ని ప్రభావితం చేస్తుంది, ఇది హార్మోన్ల అసమతుల్యతకు, ఋతుస్రావం ఆలస్యంకు దారితీస్తుంది. యోగా, ధ్యానం, విశ్రాంతి పద్ధతులు ఒత్తిడి నిర్వహణలో సహాయపడతాయి.

బరువు మార్పులు: బరువు పెరగడం లేదా తగ్గడం హార్మోన్ల ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది,

# అంతర్యామి

## కోడె కడితే కోటి వరాలు..



దక్షిణకాశీగా... హరిహర క్షేత్రంగా... కోడెకడితే కోటి వరాలిచ్చే ఎములాడ రాజన్నగా... రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయం ప్రసిద్ధి. దక్షిణకాశీగా పేరుగాంచిన ఈ ప్రసిద్ధ శైవక్షేత్రం మహాశివరాత్రికి ముస్తాబవుతున్న సందర్భంగా ఆలయ విశేషాలివి...

పూర్వం నారద మహాముని భూలోకంలో సంచరిస్తూ పాపాలతో బాధపడుతున్న జనాలను చూసి... వారికి పాప విముక్తి కల్పించమని పరమశివున్ని వేడుకుంటాడు. స్వామి మొదట కాశీలో ఆ తరువాత చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరం మీదుగా వేములవాడలో ఉద్భవించినట్లు కథనాలు ఉన్నాయి. దక్షయజ్ఞంలో బాహువులు కోల్పోయిన సూర్యుడు ఇక్కడ ధర్మగుండంలో స్నానం ఆచరించి బాహువులు పొందాడని... అందుచేత దీనిని భాస్కర క్షేత్రంగా పిలుస్తారనే మరో కథనం ప్రాచుర్యంలో వుంది. పూర్వం ఈ ప్రాంతాన్ని 'చెంబులవాటిక' అని పిలిచేవారు. అది కాలక్రమంలో వేములవాడగా మారిందట. ఈ ప్రాంతాన్ని క్రీ.శ 750 నుంచి 973 వరకు చాళుక్యరాజులు పాలించగా వారిలో మొదటి నరసింహుడికి రాజాదిత్య అనే బిరుదు ఉందని, ఆయన హయాంలో కట్టిన గుడి కనుక ఇక్కడ శ్రీస్వామివారు శ్రీరాజరాజేశ్వరుడు అయ్యారనేది మరో కథనం.

ధర్మగుండం విశిష్టత

వేములవాడ క్షేత్రంలో వున్న కోనేరును ధర్మగుండంగా పిలుస్తారు. రాజరాజనరేంద్రుడు కుష్టువ్యాధితో బాధపడుతూ ఈ క్షేత్రాన్ని సందర్శించి ధర్మగుండంలో స్నానం ఆచరించడంతో వ్యాధి నయం అయినట్లు స్థలపురాణం చెబు తోంది. అందుకే దీర్ఘకాలిక చర్మవ్యాధులతో బాధపడుతున్నవారు ధర్మగుండంలో స్నానాలు చేస్తే వ్యాధి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం. స్వామివారి సన్నిధిలో నిద్రచేస్తామని మొక్కుకున్న భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేసి, తడిదుస్తులతో స్వామిని దర్శించుకుని, తలనీలాలిస్తారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటారు.

దేవతలకు నిలయం


వేములవాడలో శ్రీరాజరాజేశ్వర స్వామి వారితో పాటుగా అనుబంధంగా అనంతకోటి పద్మనాభస్వామి, శ్రీసీతారామస్వామి వారు వైష్ణవ దేవతామూర్తులు కొలువుదీరడం మరో విశేషంగా చెప్పవచ్చు. భీమేశ్వరాలయం, బద్దిపోచమ్మ, నగరేశ్వర, కేదారేశ్వర, వేణు గోపాల స్వామి, మహాలక్ష్మీ, కనకదుర్గ, మామిడిపెల్లి శ్రీసీతారామచంద్రస్వామి, అగ్ర హారం శ్రీజోడాంజనేయస్వామి దేవాలయా లున్నాయి. రాజన్నను దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు.


కోడెమొక్కుల రాజన్న...

రాజన్న ఆలయంలో తరతరాలుగా విశిష్టమైన ఆచారం ఉంది. సంతానం లేని దంపతులు తమకు కొడుకు పుడితే కోడెను కట్టేస్తామని మొక్కుకుంటారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.12.03.2025

# ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కలెక్షన్ కట్ చేయడం సరైన పద్ధతి కాదు పవర్ కట్ పైదళిత సంఘాల ఫైర్





కాకినాడ జిల్లా పిఠాపురం పలనాడు జ్యోతి మార్చ్ 11: నిరుపేద విద్యుత్తు వినియోగదారులకు 200 యూనిట్ల వరకుఫ్రీ అని నాడైనా ,నేడైనాదళితులకు సబ్సిడీ పాలసీని పెట్టిప్రభుత్వలే కొంత కాలం ఎరవేసిపేరుకుపోయిన సబ్సిడీ అసలు బిల్లు 10000వేలు20000వేలు అయ్యే సరికి బిల్లు చెలించాలని ఒత్తుళు తెచ్చేది ప్రభుత్వం ప్రభుత్వ అధికారులేలేదంటే సర్వీస్ నిలిపివేయడం అధికారులే నిరుపేదల పై ఈ కరెంట్ ఈకొరడావిసరడం సమంజసం కాదని మంగళవారం దళిత సంఘాలు ఆధ్వర్యంలో స్థానిక కరెంట్ సబ్ స్టేషన్ సిబ్బంది కి సమస్యలు తో కూడిన మెమోరండన్ ఇవ్వడం జరిగింది ఆనంతరం సబ్ స్టేషన్ ఎదురుగా ధర్నా నిర్వహించారు దళిత సంఘాలు నాయకులు మీడియాతో మాట్లాడుతూ గతప్రభుత్వంలో జరుగుతున్న తప్పులే కూటమి ప్రభుత్వం జరుగుతున్నాయని కరెంట్ చార్జీలు విషయంలో ఎన్నికలహామినొక్కి వక్కాణించి చెప్పిన మాటలు అధికారం చేపట్టాక మరిచిపోవడం దారుణమని ఎన్నికల హామి విరోధం గా జరుగుతున్నందువలనే ఈరోజు 200వందల కరెంటు చార్జీలు చెల్లింపు చేయక సబ్సిడీ వేయక సంబంధిత అధికారు దళితపేటలో వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తున్నారని మండిపట్టాడు సబ్సిడీ అని ప్రకటించడం వలనే వినుయోదాలు కట్టలేదని ఆ మొత్తాన్ని ఇప్పుడు ఒక్క సారిగా చెలించమంటే చెల్లించలేని బాధితులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కనెక్షన్ కట్ చేయడం బాధాకరమని మండిపడ్డారు ఈ సమస్య పవన్ కళ్యాణ్ గారు చంద్రబాబు గారు ఆలోచించి ఇస్తానన్న 200యూనిట్లు, దళితులకు సబ్సిడీ సకాలంలో చెల్లించకపోతే తీవ్రంగా స్థాయిలో ఉద్యమం చేపడతామని వారు అన్నారు ఈకార్యక్రమంలోఆంధ్రా మలమహానాడుజిల్లా అధ్యక్షులు, ఖండవల్లి సుబ్బారావు,దళితబహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజాలు నాగేశ్వరరావు మర్రి సత్తిబాబు,మేకల సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన పిఠాపురం మండల గ్రామముల ఆవిర్భావ సభ సన్నాహక సమావేశములు.

**ఆవిర్భావ దినోత్సవ పిఠాపురం నియోజకవర్గం సమన్వయకర్త గా మూడు రోజులపాటు 24 గ్రామములను పర్యటించి పార్టీ నాయకులు, శ్రేణులతో మమేకం అయిన విశాఖ జిల్లా చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు**

పిఠాపురం పలనాడు జ్యోతి మార్చ్ 11: జనసేన పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించబడిన చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు తన మూడవరోజు పర్యటనలో భాగంగా చిత్రాడ ,నవకంద్రవాడ,మాధవపురం,బిప్రత్రిపాడు ,భోగాపురం,రాపర్తి, రాయవరం గ్రామాలను పలువురు మండల నాయకులతో కలసి సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన పలువురు గ్రామ పార్టీ నాయకులను, సీనియర్ నాయకులను, వీర మహిళలను కలిసి పవన్ కళ్యాణ్ నాయకత్వం మన ప్రాంతానికి ఎంత మేలుచేస్తుందో ముఖ్యంగా పిఠాపురం నియోజవర్గం అభివృద్ధి పథంలో ఎలా దూసుకుపోతుందో వారి ద్వారా తెలుసుకొని పూర్తిస్థాయిలో ఈ సభను విజయవంతం చెయ్యడానికి ప్రజలందరినీ కలిసి వారిని ఈ పండగ మహోత్సవంలో భాగస్వాములు చేయాలని సూచించారు.



# నేడే ఒంగోలు పట్టణంలో కొండపి వైసిపి పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు ధర్నా


**అధిక సంఖ్యలో తరలిరావాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచన. ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపు.**





సింగరాయకొండ (పలనాడు జ్యోతి) మార్చి 11. ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంలో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల పరిధిలో ఉన్న యువత పోరు ధర్నా కార్యక్రమం జిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణంలో ఉదయం 11 గంటలకు స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు భారీ స్థాయిలో విద్యార్థిని విద్యార్థుల తో పాటు వారి వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో యువత పోరు ధర్నా కార్యక్రమం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరగబోతున్న ఈ ధర్నా కార్యక్రమానికి కొండపి నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ధర్నా యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిఏసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం నాడు సింగరాయకొండ వైసీపీ పార్టీ క్యాంపు కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థుల కు సంబంధించిన ఫీజు బకాయిలు సకాలంలో అందించడమే కాకుండా వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అందుకు యువత మరో అడుగు ముందుకు వేసి విద్యాభ్యాసం పై కుస్తీ పడుతూ తమ తమ కాళ్ళ మీద నిలబడి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని తల్లిదండ్రులపై ఫీజు భారం పడకుండా అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని ఎంతో గొప్ప విజయం గా భావించి బాల బాలికలకు సంబంధించిన నగదును వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అందువల్లనే యువత విద్యాభ్యాసం పై ఎంతో కష్టపడి విద్యతో కుస్తీ పడుతూ ఉన్నత చదువులు చదివి ఎంతో ప్రయోజకులు అయినారని డాక్టర్ ఆదిమూలపు సురేష్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు హామీలు అధికారం చేపట్టిన తర్వాత కూటమి ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ నగదును విడుదల చేయకపోవడం బాల బాలికలు విద్యాభ్యాసంపై మోయలేనంత భారం వారి కుటుంబాలపై పడిందని అందువల్లనే ఇప్పుడు బాల బాలికలు ఫీజులు కట్టలేక కుటుంబ పోషణ జరగక విలవిల లాడుతున్నారని డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూటమి ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుపరిచే విధానంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూటమి ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా యువతకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యార్థుల తల్లిదండ్రుల పై భారం పడకుండా ఇచ్చిన మాట ప్రకారమే ఎన్నికల్లో హామీని అమలపరిచి బాల బాలికలను ఆదుకోవాలని డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ నేడే అనగా బుధవారం నాడు ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఏసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఒంగోలు పట్టణంలో యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఆదిమూలపు సురేష్ యువతకు మరియు వారి తల్లిదండ్రులకు అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు వైసీపీ పార్టీ తరపున వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిలకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్ కరీం అభిబు సింగరాయకొండ మండలం ఎంపీపీ కట్ట శోభ రాణి బొట్ల రామారావు యనమల మాధవి చలంచర్ల ప్రభావతి వైసీపీ పార్టీ సీనియర్ నాయకుడు గుప్త మరియు వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుద్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.



ఇటీవల వెంకటేష్ – అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.


ఇప్పటివరకు ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్, చిరంజీవి–అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.


వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ – కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!


ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా. తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి



ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.




# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)